రోడ్డు ప్రమాదంలో రెడ్డిగూడెం వాసి మృతి

మద్దిరాల: రోడ్డు ప్రమాదంలో రెడ్డిగూడెం వాసి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా తెలిసింది.వివరాల్లోకి వెళ్తే రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కసనబోయిన నర్సయ్య(45) బతుకు దెరువు కోసం తన కుటుంబంతో హైదరాబాద్‌కు ఈ మధ్య కాలంలో వెళ్ళాడు.శనివారం స్వగ్రామానికి వచ్చే క్రమంలో చిట్యాలలో దిగి రోడ్డు దాటే క్రమంలో జాతీయ రహదారిపై ట్యాంకర్ అతి వేగంగా వెనకనుండి ఢీకొని వ్యక్తి పైనుండి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.స్థానిక పోలీసులు తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించి డెడ్‌బాడీని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆదివారం కుటుంబసభ్యులు పోస్టుమార్టం అనంతరం తన స్వంత గ్రామమైన రెడ్డిగూడెంలో దహన సంస్కారాలు నిర్వహించారు.మృతుడికి ఒక కుమారుడు,భార్య ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలం వెల్లంకి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బజారుచంద్రయ్య, తలారిరాములు, తలారి (కొమ్ము) నర్సమ్మ, బుడ్డపాపయ్య కుటుంబసభ్యులను ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు ఎడ్ల సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అవనగంటి మహేష్, ఉపాధ్యక్షులు తలారి నర్సింహ, మాజీ అధ్యక్షులు పున్న వెంకటేష్, కర్రె రమేష్, బుడ్డ భిక్షం, నాయకులు నకిరేకంటి రవీందర్, వరికుప్పల కాశీరాం, గోధుమలసోమప్ప, బాలమణి, నకరకంటి నాగరాజు, గునిస్వామి, బుడ్డ పాండు, కొయ్యలకారి రాజు, సతీష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

9న కలెక్టరేట్ ముందు జరిగే మహాపడావ్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ,మతోన్మాద విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాల అధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్ట్ 09,10 న జిల్లా కలెక్టరేట్ ల ముందు జరిగే మహా పడావ్‌లను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.భువనగిరి పట్టణంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికుల,ప్రజలకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ యాజమాన్యాలకు దేశ సంపదను దోచి పెడుతుందని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల 8 గంటల పనివిధనాన్ని 12 గంటలకు పొడిగిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సీఐటీయూ,ఏఐటీయూసీ,ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ అధ్వర్యంలో జరిగే మహాపడావ్‌లలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య, జిల్లా కమిటీసభ్యులు గాడి శ్రీనివాస్,పోతరాజు జహంగీర్, మాతయ్య, దాసు, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరు చుట్టూ గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గం కేంద్రం నుండి మండలంలోని కులంపాకతో పాటు, పాలు గ్రామాలలో ప్రజల మెరుగైన రవాణా సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికన నూతన బ్రిడ్జిలు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆలేరు పట్టణంలో పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జి, ఆలేరు కోలంపాక మధ్య గల బ్రిడ్జిని ఆయన పరిశీలించి మాట్లాడారు.ఆలేరు కొలనుపాక మధ్య వాగుపైలో లెవెల్ బ్రిడ్జి ఉండడం వల్ల ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నియోజకవర్గ కేంద్రానికి అటువైపున ఉన్న రాజపేట,బచ్చన్నపేట,చేర్యాలతో పాటుగా సిద్దిపేటకు జిల్లాకు వెళ్లే దారులు కూడా మూసుకుపోతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల ప్రజలు అవస్థ అవస్థలు పడుతున్నారని, పాలకులు బ్రిడ్జి నిర్మిస్తామని దశాబ్దాలుగా హామీ ఇస్తున్నప్పటికీ ఈ బ్రిడ్జి నిర్మాణం కావడం లేదన్నారు.ఆలేరు మెయిన్‌రోడ్డు వాగుపై బ్రిడ్జి వెడల్పు చేయకపోవడం వలన ఆలేరు పట్టణం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు ఈ బ్రిడ్జి దాటే వరకు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, ఆలేరు వాగుపై ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది వికలాంగులుగా మారారని, అయినప్పటికీ పాలకులు ప్రజల ప్రాణాల పైన శ్రద్ధ చూపించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలేరు పట్టణానికి ఆనుకొని ప్రమాదకర బ్రిడ్జి ఉండడం వలన, ఆలేరు పట్టణ దుకాణముల సముదాయం స్థిరీకరించలేకపోతుందన్నారు.ఆలేరు మార్కెట్ అభివృద్ధి కాకపోవడానికి ఇది ఒక ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు.ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి, ప్రజలు అనేక అవస్థలు పడుతున్న, ఆలేరు కొలనుపాక మధ్య వాగు బ్రిడ్జిని, ఆలేరు పెద్దవాగుపై బ్రిడ్జిని నిర్మించాలని గత శాసనసభ ఎన్నికలకు వీటిపై అనేకసార్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికలు గడిచిపోయి నాలుగున్నరేండ్లైందన్నారు.మళ్లీ ఎన్నికలకు ముందు ఏదో హడావిడి చేసి చేతులు దులుపుకోవడం కాకుండా, ఇప్పటికైనా పై బ్రిడ్జిల నిర్మాణం కోసం చిత్తశుద్ధితో మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ ఇక్బాల్ ,డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,సిఐటియు పట్టణ కన్వీనర్ మోడీగారి రమేష్, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, నల్లమాస తులసయ్య,మోరిగాడి మహేష్, మోడీ గాడి అజయ్, డివైఎఫ్‌ఐ నాయకులు చెన్న రాజేష్,వడ్డెమాన్ విప్లవ, బండ శ్రీను, మొరిగాడి అశోక్, చింతల నాగరాజు,ఎస్ఎఫ్‌ఐ నాయకులు కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల సంస్కరణలపై మరో ఉద్యమం

- గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి
- శిక్షణ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మిక చట్టాల సంస్కరణలపై మరో ఉద్యమం చేపట్టుతామని సీఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు సంస్కరణ పేరిట కొత్త చట్టాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొత్త చట్టాలు కార్మికులకు ఉరితాళ్లుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని, వాటిని తిప్పుకొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు, సంక్షేమంపై కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలే అత్యధికంగా కార్మికులుగా జీవిస్తున్నారని వారి సంక్షేమం కోసం పాలకులు కట్టుబడి ఉండాలని చెప్పారు. కనీస వేతనం 26వేలు అమలు చట్టబద్ధత చేయాలన్నారు. 32 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్మికుల స్థానంలో ప్రయివేటు వ్యక్తులను నియమించి పనులు చేయించుకోవడం సరైనది కాదన్నారు. అవగాహన లేని కార్మికులతో పనులు చేయించుకోవడం వల్ల రాష్ట్రంలో ఇప్పటివరకు పదిమంది చనిపోయారని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి బలమైన పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, సీఐటీయూ నాయకులు దయానంద్, రెండి శ్రీనివాస్, అనోక్, శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్య, బుచ్చయ్య, నాగరాజు, రవి, వెంకటేశ్వర్లు, సైదులు, జహీర్, ప్రసాద్, సుశీల, సైదమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు నూతన వేతనాలు చెల్లించాలి

ఏజెన్సీలు స్పందించకపోతే నీళ్లు బందు చేస్తాం

మిషన్ భగీరథ కార్మికులకు నూతన వేతనాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల ఆందోళనకు ఆదివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని అది కూడా ఐదు నెలలకోసారి వేతనాలు ఇవ్వడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. తక్కువ వేతనం ఇవ్వడం వలన మిషన్ భగీరథ కార్మికులకు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. 15 రోజులుగా కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పాలకులు, యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మేఘ, రాఘవ, జీవిపిఆర్, సియాన్ వంటి ఏజెన్సీల యాజమాన్యం జాయింట్ మీటింగ్ చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో గ్రామాలకు నేటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు. జీవో 60 ప్రకారం కనీస వేతన అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులు పదేపదే ఆందోళన చేసి అధికారులను కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే కనీస వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇతర సౌకర్యాలు కల్పించాలని చట్టంలో స్పష్టంగా ఉన్న అది అమలు చేయడం లేదని దీనిపై చర్యలు తీసుకోవాల్సిన కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదన్నారు. తమ హక్కుల సాధన కోసం కనీస వేతన అమలు కోసం మిషన్ భగీరథ కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

గద్దర్ అకాలమృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజా యుద్ధనౌక గాయకుడు,ప్రజా ఉద్యమకారులు గద్దర్ అకాల మరణంప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ,జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు,ధీరావత్ రవినాయక్, మట్టిపల్లి సైదులు, నగారపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితాంతం పాటే ప్రాణంగా నమ్మి తన ఆటాపాట ద్వారా ప్రజలను కదిలించి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని గుర్తు చేశారు.నాటి నక్సల్బరీ పోరాటం నుండి ప్రత్యేక తెలంగాణ సాధన వరకు ఆయన నిర్మించిన అనేక పోరాటాలు మరువలేనివని కొనియాడారు. 75 ఏండ్ల వయస్సులోనూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని పేర్కొన్నారు.ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమాలకు, సామాజిక పోరాటాలకు తీరని లోటని తెలిపారు.గద్దర్ మరణించినప్పటికీ ఆయన రాసిన పాటలు ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయన్నారు.తన పాట ద్వారా అనేక ప్రభుత్వాలను ప్రశ్నించిన చరిత్ర గద్దర్‌కు దక్కిందన్నారు. గద్దర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి జోహార్లు అర్పిస్తున్నామన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య విమర్శించారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో రెండు రోజుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆర్. కృష్ణయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువు దెబ్బతింటుందని కృష్ణయ్య గుర్తు చేశారు. పేద కులాలు చదువుకుంటే సంపన్న వర్గాల దోపిడీ పాలన అంతమవుతుందని, పేద కులాలలో చైతన్యం పెరిగి రాజ్యాధికరం దిశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నారని పేర్కొన్నారు. ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ, ఈబీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల ప్రకారం కాలేజి విద్యార్థుల మెస్ చార్జీలు, ఇంటర్, డిగ్రీ వారికి సంవత్సరానికి 5500 నుంచి 20 వేలకు, ఇంజినీరింగ్, పి జి కోర్సుల వారికి రూ.6500 నుంచి 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్పి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల బలమేందో చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, కాంగ్రెస్ నాయకులు తండు సైదులుగౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, మోదీ రాందేవ్, వగిడి జీడయ్యలు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఫారింగు నరేష్‌గౌడ్, మండల యాదగిరి యాదవ్, కొంపల్లి రామన్నగౌడ్, నిమ్మనుకోటి శివకుమార్, బచ్చనబోయిన సాయికుమార్, స్వామి, మండల సురేష్‌యాదవ్, దూదిమెట్ల నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన ఎంపీ కోమటిరెడ్డి కృషి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనులను ప్రారంభించారు. తెలంగాణలోని 21 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్రంతో తాను జరిపిన చర్చలు, తీసుకొచ్చిన నిధులపై వివరించారు. భువనగిరితోపాటు జనగామ రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై మాట్లాడేందుకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ని కొన్నాళ్ల క్రితం కలిశానన్నారు.వారు సానుకూలంగా స్పందించి రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేశంలో రైల్వే వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు వందే భారత్ ట్రైన్స్, రైల్వే స్టేషన్ల అభివృద్ధి సహా పలు కార్యక్రమాలు జరుగుతున్నాయనారు. ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకుని, రానున్న రోజుల్లో ఈ రెండు రైల్వే స్టేషన్లు కొత్త మోడల్‌లో అభివృద్ధి చేయాలని కోరినట్టు తెలిపారు.ఎంఎంటీఎస్ ట్రైన్ ఘట్ కేసర్ వరకే ఉందనీ, పొడిగింపులో భాగంగా రాయగిరి వరకే చేయాలని ప్రపోజల్ వచ్చిందనీ, నేను మాట్లాడి, ప్రపోజల్ ను మార్పించి యాదగిరి గుట్ట వరకు పొడిగించాననీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా కట్టకుండా ఉంటే ఇలా కుదరదని ప్రధాని మోడీ తో చర్చలు జరిపి రాష్ట్రంతో సంబంధం లేకుండా ఎంఎంటీఎస్ పొడిగించాలని కోరాను. కేంద్రమంత్రితో కూడా చర్చలు జరిపాను అని అన్నారు. ఇద్దరూ సానుకూలంగా స్పందించడంతో యాదగిరి గుట్ట వరకు కొత్త లైన్ వేస్తున్నామని చెప్పారనీ,జనగామ వరకు ఎంఎంటీఎస్ పొడిగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా, మంత్రి అయినా కేంద్రంతో మాట్లాడి, చర్చలు జరిపితేనే అభివృద్ధి జరుగుతుందనారు. తెలంగాణలోనే కాదు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఎక్కువ నిధులు తీసుకొచ్చింది నేనే అని అన్నారు. రహదారులు, ఫ్లైఓవర్ల కోసం కేంద్రంతో ఎన్నోసార్లు చర్చలు జరిపినట్లు, ఒకరోజు ముందు అడిగినా ప్రధాని అపాయింట్ మెంట్ అడిగితే అభివృద్ధి గురించే వస్తారని ఆయనకు తెలుసునని అందుకే వెంటనే అపాయింట్మెంట్ ఇచ్చినట్లు తెలిపారు.విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం చర్చలు జరిపినట్లు తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు నాయకులు కొట్లాడుకోవాలనీ, మిగిలిన సమయాల్లో ప్రజల కోసం కలిసి పని చేయాలన్నారు.ఎమ్మెల్యేని, జిల్లా మంత్రిని ఇవాళ రమ్మని చెప్పినా రాలేదని, ఇది కరెక్ట్ కాదన్నారు.



ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధ్యక్షతన ఆదివారం జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కలిసి మాట్లాడారు.జిల్లాలోని ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు స్థానిక ప్రజా ప్రతినిధులకు తప్పక ఆహ్వానాలు ఉండాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో అద్భుత పథకాలు అందిస్తుందని రైతు రుణ మాఫీ ద్వారా మొదట విడతలో 17 వేల మందికి లక్ష చొప్పున రుణ మాఫీ జరిగిందని , బాంక్ నుండి రుణాలు పొందిన రైతులందరికీ క్రమేపన మాఫీ చేయనున్నదన్నారు.సమావేశములో భాగంగా ముందుగా సంబంధిత వైద్యశాఖ అధికారి మాట్లాడుతూ 11009 ప్రసవాలు చేపట్టి కెసిఆర్ కిట్స్ అందించామని, గర్భిణులకు అవగాహన కల్పించి నార్మల్ ప్రసవాలు జూన్ మాసం వరకు 57 శాతం పెంచామన్నారు.డీఎంహెచ్ఓ మాట్లాడుతూ కోటాచలం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ట్యాబ్స్ అందచేసి అన్ని కుటుంబాల ఆరోగ్య వివరాలను ఆన్లైన్‌లో పొంది పరిచి డిజిటల్ రెజిస్టర్స్ అందచేస్తున్నామని అన్నారు. అలాగే 16 పీహెచ్‌సీల మరమ్మతులు చేపట్టామన్నారు. నూతన భవన నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కళ్ళ కలకలు వస్తున్నందున అన్ని కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే కలెక్టర్ ఇట్టి విషయంపై వెబెక్స్ ద్వారా కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా పౌర సరఫరా శాఖ ద్వారా జూన్ 2021 వరకు చేసుకున్న దరఖాస్తులలో అర్హులుగా 9373 గుర్తించి ఆహార భద్రత కార్డులు అందించామని ఈ నెల నుండి బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 610 చౌక దుకాణాల ద్వారా వివిధ కార్డులకు సంబంధించి 933536 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు.పౌర సరఫరాల శాఖ ద్వారా 148 వసతి గృహాలు,1186 పాఠశాలలకు 255.816 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.నెలకు రూ.1.07 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు.2022-23 వానాకాలం లో 45746 మంది రైతుల వద్ద రూ.531.68 కోట్ల తో258155 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు.60998 రైతుల వద్ద నుండి 3,59,828.280 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నేరుగా రూ. 741.25 కోట్లు జమ చేశామన్నారు.భూగర్భ శాఖ ద్వారా ఆర్థిక సంవత్సరంలో 50 స్థలాల్లో భూగర్భ జలాల అన్వేషణ లో భాగంగా జూన్ నాటికి 15 చోట భూగర్భ జలాల అన్వేషణ చేపట్టామన్నారు.పశు సంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో వివిధ వ్యాధులతో ఉన్న పశువులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఆవు, గేదె జాతి 239728 అలాగే గొర్రెలు, మేకలు 653217 ఉన్నాయని తెలిపారు.మొదటి విడతలో 17229 మంది లబ్దిదారులకు 215.30 కోట్ల వ్యయం తో గొర్రెల యూనిట్లను అందించామని అలాగే రెండో విడతలో ఇప్పటి వరకు 170 మంది లబ్దిదారులకు 2.97 కోట్ల వ్యయం తో గొర్రెల యూనిట్లు అందించామన్నారు.మత్స్య శాఖ ద్వారా ఆధ్వర్యంలో 17276 మంది 157 సంఘాలు ఉన్నాయని 850 చెరువులలో 355.62 లక్షల చేపపిల్లలు, 2.49 లక్షల రొయ్య పిల్లల టెండర్లు పిలిచామని తెలిపారు. జిల్లాలో త్వరలో మహిళ సొసైటీ ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో 1271 పాఠశాలల్లో 138317 మంది పిల్లలు విద్యానభ్యసిస్తున్నారని,మన ఊరు-మన బడి కింద 329 పాఠశాలలను గుర్తించామన్నారు.27 పాఠశాలలు ప్రారంభించడం జరిగిందని, 12 ప్రారంభానికి సిద్ధంగా వున్నాయన్నారు.50 పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.మిషన్ భగీరథ, ఎక్సైజ్ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పథకాలపై వివరించారు. పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు లేవనెత్తిన పలు శాఖల అంశాలపై ఆదనవు కలెక్టర్, చైర్‌పర్సన్ పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందని సభ్యులకు జెడ్పీ చైర్‌పర్సన్ వివరించారు.ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీ సీఈఓ సురేష్, జెడ్పీటీసీలు,ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బండసోమరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నల్లమాసు అంజయ్య మృతిచెందడంతో , ఆయన కుటుంబానికి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈరబోయిన జనార్ధన్ యాదవ్,ఉపసర్పంచ్ యాట రమేష్, మాజిసర్పంచ్ సురుపంగ మాధవి అయిలయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు మజ్జిగ కుమార్, యూత్ అధ్యక్షులు నల్లమాసు నరేష్ గౌడ్, నాగిరెడ్డిపల్లి గ్రామశాఖ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి గౌరయ్య, యాట వెంకటేష్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక 28వ వార్డు జీ.జేనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పట్టణంలో అన్ని వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. రూ.7,000 కోట్లతో అభివృద్ధి చేశానని మంత్రి గొప్పలు చెప్పుకుంటున్నాడని, ఆ నిధులతో నియోజక వర్గం అభివృద్ధి చెందిందా లేక మంత్రి అనుచరులు అభివృద్ధి చెందారా అని ఆరోపించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 20,000 పక్కా గృహాలు నిర్మించామని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎన్ని గృహాలు నిర్మించి ఇచ్చారో చెప్పాలన్నారు. పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, 5 లక్షల రూపాయల తో పక్కా ఇల్లు, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతు బంధు 15 వేల రూపాయలు, భూమిలేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, 18 సంవత్సరాల చదువుకుంటున్న యువతులకు ఎలక్ట్రిక్ బైక్, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా పది లక్షల రూపాయల లోన్ సౌకర్యం కల్పిస్తామని రమేష్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శనగాని రాంబాబు గౌడ్,దేవయ్య, బైరు మహేష్ ల ఆధ్వర్యంలో 28వ వార్డుకు చెందిన ఎల్గురి వెంకటేష్, మునుగోటి నర్సయ్య, గంగరబోయిన సైదులు,నగేష్, జాని,జావేద్, పాశం వీరయ్య, కందికంటి వెంకన్న,చింత శ్రీను,మని,వెంకటేష్, మరగాని రవి లు బి.ఆర్.యస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వేములపల్లి మండల వాసికి డాక్టరేట్



నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన మద్దిరాల మోహన్‌రెడ్డికి డాక్టరేట్ లభించింది. కాకతీయ యూనివర్సిటీ పరీక్షలనియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ప్రకటించినట్లు ఆదివారం మోహన్‌రెడ్డి తెలిపారు. "రీజనల్ మూమెంట్స్ ఎండ్ ఓటింగ్ బిహేవియర్-ఏ స్టడీ ఇన్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్"అనే అంశంపై కేయూ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. మండలంలోని ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి జెయం.రెడ్డి, శాంతినికేతన్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేశాడు. డాక్టర్ లభించడం పట్ల కుటుంబ సభ్యులు, మండల ప్రజలు, మిత్రులు అభినందనలు తెలియజేసి ఆనంద వ్యక్తం చేశారు.

దళిత ఆత్మీయ సమ్మేళనానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-త్రిపురారం

నల్లగొండలో ఆదివారం జరిగిన దళిత ఆత్మీయుల సమ్మేళనం సభకు త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో దళిత ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. వారి వెంట జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూరపాటి సైదులు, త్రిపురారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరయ్య, త్రిపురారం ఉపసర్పంచ్ పిబి. శ్రీను, త్రిపురారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి, అన్నారం గ్రామ ఉపసర్పంచ్ చిత్రం నరేష్, కోటేష్ పల్లె నాగరాజు, సైదులు, అలంపల్లి వెంకటేశ్వర్లు, కార్తిక్, ఏసు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి

- **విగ్రహాల శంకుస్థాపనలో ఆర్.కృష్ణయ్య**

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, భారత అణు పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ ఉద్యమ అమరుడు కొల్లోజు శ్రీకాంతాచారి విగ్రహాల ప్రతిష్ట భూమిపూజా మహోత్సవానికి ముఖ్య అతిథిగా



ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద అందరికీ ఉన్నప్పటికీ సమాజానికి తన వంతు సహాయంగా పాటుపడాలన్న గుణం కొందరికే ఉంటుందని, అది బీఎల్ఆర్‌కు ఉండటం అభినందనీయమన్నారు. అణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుల గొప్పతనాన్ని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ నిరంతరం తపిస్తూ, మార్గదర్శనం చేశారన్నారు. ఉద్యమం తారా స్థాయికి చేర్చేందుకు కాసోజు శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం చేసి ఉద్యమానికి ఊపిరులుదారన్నారు. వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. భావితరాలకు మహనీయుల గొప్పతనం తెలియజేసేందుకు పట్టణం నడిబొడ్డులో విగ్రహాలు ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, బెజ్జం సాయి, ధనావత్ సిద్ధూనాయక్, పోలగాని వెంకటేష్‌గౌడ్, చౌగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విప్లవ కవి, రచయిత, ప్రజా గాయకుడు గద్దర్ (అలియాస్ విఠల్‌రావు) మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ(ఎం) తెలియజేస్తున్నదని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలో నిర్వహించిన అనేక సభలు, సమావేశాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన మహాజన పాదయాత్ర సందర్భంగా, టీ-మాస్ వేదిక ఆధ్వర్యంలో జరిగిన అనేక సభలలో ఆయన పాల్గొని ప్రజా ఉద్యమాలకు మద్దతిచ్చారని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకోసం అనేక పాటలు రాయడంతో పాటు తన ఆట, పాట ద్వారా 'ప్రజా యుద్ధనౌక'గా పేరుపొందారని, ఆయనపై హత్యాయత్నం సందర్భంగా ఇప్పటికీ వెన్నెముకలో తూటా ఉన్నా ఖాతరు చేయకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన గళాన్ని వినిపించారని తెలిపారు. నాటి నైజాం నవాబు దాష్టీకాలను ఎండగడుతూ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన 'బండెనక బండి కట్టి 16 బండ్లు కట్టి' పాట నేటికీ చిరస్థాయిగా నిలిచిందని, ఆయన వేషధారణ ప్రజలను ఆకర్షించేదని పేర్కొన్నారు. ప్రభుత్వం, మావోయిస్టుల మధ్య జరిగిన శాంతి చర్చలలో కీలకపాత్ర పోషించారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలి

- **మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యలపై యువకులు ఉద్యమాలు చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానికంగా డీవైఎఫ్ఐ సీతారాంపురం నూతన శాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులు బతకలేని పరిస్థితిని తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తూ ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది రాజకీయంగా లబ్ధి పొందాలని దురుద్దేశంతో మనుషుల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మతాల పేరిట రాజకీయం చేస్తూ హింసను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా అబద్ధాలను నిజంగా ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టుతూ వాస్తవాలను ప్రజలకు వివరించి చైతన్యపరచవలసిన



బాధ్యత యువతరంపై ఉందన్నారు. యువకులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేసి వాటి పరిష్కారం కోసం యువకులు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎండీ.వదూద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే. సాబేర్‌లతో పాటు మరి కొంతమందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవినాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఆయూబ్, సీఐటీయూ నాయకులు లక్ష్మీ నారాయణ, నాయకులు షకీల్, సాజిద్, మహేష్, వనం సైదులు, అలీఖాన్, ఆవేజ్, కలీమ్, అజీమ్,సిరాజ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యతలోపం లేకుండా చూడాలి

నవతెలంగాణ-నకిరేకల్

రహదారి విస్తరణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు. ఆదివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో భూతుకురి వెంకటరెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న జీపీ కార్యదర్శులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వరంగల్ జిల్లా రాయపర్తి మండల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గూగులోతు అశోక్, కుమారుడు గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో బాలునికి జరుగుతున్న చికిత్స కోసం నల్లగొండ జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.



ప్రవళికకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డులో గాలి లక్ష్మీనరసింహ కూతురు ప్రవళిక అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతదేహానికి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి ,సాగర్ల గోవర్ధన్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమం ఆదివారం మూడవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రవీందర్ స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతిసమస్య తన ఇంటి సమస్యలానే భావించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస్, చిట్టిపోలు యాదగిరి, ఒంటిపాక నాగయ్య, చిట్టిపోలు గోపి, ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, చనగోని రాజశేఖర్ గౌడ్, దైద సురేష్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చనగోని నాగరాజు, వంటెపాక ప్రసాద్, శేఖర్, శ్రవణ్, గిరి, ముషం రమేష్, జానీ, నల్లగొండ మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో జయశంకర్ కృషి మరవలేనిది

- **ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషిని, దృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలోని మీ సేవ కేంద్రం పక్కన గల ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



జిల్లా పోలీస్ కార్యాలయంలో..

మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్‌కు దిశా నిర్దేశం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ పంకజ్‌యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89 వ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ కే.అపూర్వరావు జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఎస్‌బీ డీఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, 2 టౌన్ సిఐ పీఎన్‌డీ.ప్రసాద్, 1 టౌన్ సిఐ సత్యనారాయణ, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండల్‌రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీను, ఆర్ఐ హరిబాబు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

మున్సిపల్ కార్యాలయంలో..

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ మొదటి సైదిరెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఎంసీ ముసాక్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ అస్తిత్వానికి అక్షర రూపం ఇచ్చిన వైతాళికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఒగ్గు సైదులు, ఎస్ఓ నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

'శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుంది'

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుందని అక్కడ ప్రజలు సమానత్వంతో జీవిస్తారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఆర్‌టీఐ మాజీ కమిషనర్ కట్ట శేఖర్ రెడ్డిలు అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నాగార్జునసాగర్ విజయ విహార్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అశాస్త్రీయత మూఢనమ్మకాలు వంటివి



ఎప్పటికీ సమాజానికి మంచివికావన్నారు. విద్యార్థి దశలో చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అంటూ సమసమాజ స్థాపనకు కృషిచేసి ఇప్పుడు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఒకచోట చేరడం ఆనందదాయకమన్నారు. తమ ఉద్యమ స్ఫూర్తి పోరాట అనుభవాలు నేటి తరం విద్యార్థి నాయకులకు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను అశాస్త్రీయత వైపు మళ్లిస్తోందని దీని పట్ల ప్రతి విద్యార్థిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రస్తుత విద్యార్థినేతలది, మాజీ నాయకులపై కూడా ఉందని వారు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను అధ్యయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కట్టా శేఖర్ రెడ్డి జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఆహ్వాన కమిటీ చైర్మెన్ శ్రీనివాస్, కో చైర్మెన్లు మెగావత్ సీతారాం, రాజేష్, రమావత్ మల్లికార్జున్, కట్ట వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.శ్రావణ్ కుమార్, వల్ల దేవేందర్‌రెడ్డి, తిప్పర్తి మహేష్, రాంపల్లి తిరుమలేష్, వేముల రాజు, సతీష్, యాదయ్య, వెంకన్న, రాజారాం, వెంకటేష్, శ్రీనునాయక్, కిషన్ హేమ్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుకొచ్చాయి..!

- **స్నేహితుల దినోత్సవం రోజున..**
- **పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!!**
- **గురువులను సన్మానించిన విద్యార్థులు**



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

గుర్తుకొస్తున్నాయి....గుర్తుకొస్తున్నాయి....కాలేజ్ రోజులను గుర్తు చేసుకున్నారు. 36 సంవత్సరాల క్రితం కలసి చదువుకున్న పాత దోస్తులు కలిసి ఆదివారం సరదాగా గడిపారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-88 సిఈసి గ్రూప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. నాడు కామర్స్ బోధించిన కే.నరసింహులు లెక్చరర్‌ను 36 సంవత్సరాల అనంతరం కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ మంచి పౌరులుగా, ఉద్యోగస్తులుగా వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. మానవ విలువలను పెంపొందించాలని, మీ పిల్లలను సక్రమ మార్గంలో నడిచే విధంగా పెంచాలని, దేశభక్తిని బోధించాలని కోరారు. సుమారు 45 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ గత మధుర స్మృతులను గుర్తు చేసుకొని భవిష్యత్తులో కూడా తమ అనుబంధాలను కొనసాగించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బీ.నరేందర్, పీ.చందు, నర్సోజి, రేపాల శ్రీనివాసు, శ్రీనివాస్‌రెడ్డి, పాపయ్య, రేణుక, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

తడకమల్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడకమల్లలో 1995-1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆ నాడు 10 వ తరగతి చదివిన 40 మంది విద్యార్థులు పాల్గొని ఆనాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ నాటి ఉపాధ్యాయులు ఎస్‌కే.గులాం రసూల్, జి.అచ్చిరెడ్డి, పోరెడ్డి ఇంద్రారెడ్డి,అనంతుల నాగయ్య, కొత్తపల్లి జోషఫ్, విద్యార్థులు రాచకొండ రవీందర్, ఓంకార్,నాగబాబు,సైదులు,సింగు సైదులు ,రమేష్, కె. గీత,చంద్రకళ,ఖలేధా తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997 -98 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. సన్మానించబడ్డవారిలో ప్రిన్సిపాల్



చండూర్

నర్సింహారెడ్డి, పరమేశం, నరసింహ, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, భారతమ్మ తదితరులు ఉన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తమ బ్యాచ్‌లో ఎవరికైనా ఆపద వస్తే అంతా కలిసి ఆదుకోవాలని నిర్ణయించారు. ఆటపాటతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మా రెడ్డి నర్సిరెడ్డి కారింగు రాజు, తిరుమణి శ్రీను, బొమ్మ నరసింహ, రాహుల్, చిలుకూరి చంద్రశేఖర్, గంట సత్యనారాయణ, కిరణ్



నకిరేకల్

కుమార్ ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

నకిరేకల్ : నకిరేకల్ లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్షిప్ డేను పురస్కరించుకొని లయన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు లయన్స్ ప్రతినిధులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో చార్టెడ్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డిరెడ్డి, లయన్స్ ట్రస్ట్ చైర్మెన్ బొల్లం కృష్ణమూర్తి, జోన్ చైర్మెన్ రావిరాల అశోక్, ఎన్.రామ్మోహన్‌రావు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, బాణాల రామిరెడ్డి తక్కెళ్ళపల్లి ప్రభాకర్‌రావు, దామెర సూర్య కుమార్, బీ. ప్రకాష్‌రావు, గుర్రం అంతయ్య, పోతుల మల్లయ్య గార్లపాటి రవీందర్‌రెడ్డి, కోటగిరి రమేష్, సోమ యాదగిరి, దైద రవీందర్, కనుకుంట్ల వెంకటరెడ్డి, సోమకృష్ణమూర్తి, ఆడెపు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీని ప్రభుత్వమే రద్దు చేయించాలి

- **టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్**

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్‌లో చేపట్టిన ఫార్మా కంపెనీని రద్దు చేయించే బా ధ్యత ప్రభుత్వానిదేనని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, దీనిని అడ్డుకునేందుకు అందరితో కలిసి పోరాటం చేసేందుకు పార్టీ నాయకులు ముందుండాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలోని చౌటులో ఫార్మా కంపెనీలతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. మంత్రి కేటీఆర్ హామీతో కలెక్టర్ నిలుపుదల చేసినప్పటికీ కోర్టు ఆర్డర్తో మళ్లీ నిర్మాణ పనులు



మొదలుపెట్టారని, ఇప్పుడు ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఫార్మా కం పెనీని రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ నెట్టు శ్రీకాంత్, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోసుకొండ వెంకటేశ్, గుర్రం కృష్ణయ్య, పాషా, పెట్టికాల అంజయ్య, రాములు, శ్రీకాంత్, శ్రీనివాస్‌గౌడ్, మురళి, సుధాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మూగబోయిన అమ్మ తెలంగాణమా.. ఆకలి కేకల గానమా..!

- **మిర్యాలగూడతో అన్యోన్య బంధం...!**

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ ప్రజల ఘోషను పాటల రూపంలో పాడి ప్రజలను తెలంగాణా ఉద్యమంవైపు ఆకర్షితులను చేసిన ఆ గొంతు మూగబోయింది. అమ్మ తెలంగాణమా..ఆకలి కేకల గనమా...అంటూ పాట పాడి ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన..ఆ గానం ఆగిపోయింది.పక్షం రోజుల క్రితం గుండె సంబంధిత వ్యాధి చికిత్స కోసం ఆస్పత్రి వెళ్లిన ఆ గాన యోధుడు మళ్ళీ ఘనం వినిపించకుండానే కన్ను మూశారు. పాటల ద్వారా ప్రజలకు దగ్గరైన అయన తన పేరునే గద్దర్‌గా మార్చుకున్నాడు. నివాసం హైదరాబాద్ అయినప్పటికినీ నల్గొండ జిల్లాతో పాటు మిర్యాలగూడ ప్రాంతంతో గద్దర్‌కు అన్యోన్య బంధం ఉంది. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో జరిగిన ప్రతి కార్యక్రమానికి హాజరై తన గనాన్ని, గొంతును వినిపించారు.ముఖ్యంగా మున్సిపల్ కాంప్లెక్స్,గ్రంధాలయం. రౌండ్ వద్ద, ఎంపిడిఓ కార్యాలయం, ఆర్డీఒ, కార్యాలయం వద్ద జరిగిన తెలంగాణ ధూం ధాం కార్యక్రమంలో పాల్గొని ప్రజలను తెలంగాణా ఉద్యమం వైపు ఆకర్షితులను చేశారు. అంతేగాక సీపీఐ(ఎం) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమంలోనూ అయన పాల్గొన్నాను. మిర్యాలగూడలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలోనూ పాల్గొని పాటలతో ఉతేజ పరిచారు.

గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

నల్లగొండ కలెక్టరేట్ : సమాజంలో పేరుకుపోయిన అంతరాలు, సామాజిక వివక్షపై వామపక్ష ఉద్యమాలలో విప్లవ పార్టీలలో చురుకైన పాత్ర పోషించిన ప్రజావాగ్గేయకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఆదివారం ఒక ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఈ రాష్ట్రంలో నిర్వహించిన కుల వివక్షవ్యతిరేక పోరాటాలు, సామాజిక ఉద్యమాలకు బాసటగా నిలిచారని పూలే, అంబేద్కర్ జన జాతరల ద్వారా ప్రజలను చైతన్య పరచుటకు తన వంతు పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీపీఐ జిల్లా సమితి సంతాపం

పీడిత ప్రజల వైపు నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించి అనేక అక్రమ కేసులు నిర్బంధాలను ఎదుర్కొన్న ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సంతాపాని తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చిట్యాలటౌన్ : ప్రజా కవి, గాయకుడు, బడుగు,బలహీనవర్గాల విప్లవ స్ఫూర్తిసుదీర్ఘ కాలం పాటు విప్లవోద్యమంతో పాటు ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక ఉద్యమాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బుల్లెట్‌లను సైతం లెక్కచేయకుండా అలుపెరగని ప్రజా యుద్ధ పోరాట యోధుడు గద్దర్ మృతి చెందడం అత్యంత విషాదకరమని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గద్దర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని గద్దర్ కు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు కళాకారుడు గద్దర్ (74) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు జిట్ట నగేష్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం ఆదివారం ఒక ప్రకటన ద్వారా వ్యక్తం చేశారు. గద్దర్ మరణం ,పేద ప్రజలకు నష్టమని వారి మరణంతో ప్రజా గొంతుక మూగబోయిందని తెలిపారు. తన ఒంట్లో బుల్లెట్ ఉన్నా ప్రజలను చైతన్య పరచడంలో తమ పాటతో ఆటతో అందరిని ఆలోచింపజేశారని, ఆయన మరణం ఎన్నటికీ వృధాకాదని పేర్కొన్నారు.

చండూరు : ప్రజా గాయకుడు, పాటల పల్లకి అయిన గద్దర్ అకాల మృతికి కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. తెలంగాణ ఉద్యమాన్ని తన పాట ద్వారా ఉగ్రూతలూగించి నిత్యం చైతన్య పరిచిన ప్రజా గాయకుడు గద్దరనారు తెలంగాణలో నిత్యం పొడుస్తున్న పొద్దు వలె నిత్యం కనిపిస్తాడని గుర్తు చేసుకున్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం

- **ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ**

నవతెలంగాణ-మిర్యాలగూడ



తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. పట్టణంలోని సీతారాంపురం సెక్టార్ పరిధిలో 2-3 సెంటర్లో ఆదివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీలలో మంగళవారం, శుక్రవారం ఏఎన్సీ చెకప్స్ జరుగుతాయని తెలిపారు. ఆరోగ్యలక్ష్మీ పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రం నుండి గర్భిణీలకు భోజనం అందించాలని కోరారు.అదేవిధంగా సామ్ లో ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో బాలామృతం ప్లస్ అందించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మేరాజ్, షబానా బేగం, షాహిన్ నజుమా, గౌసియా, విజయ, చంద్రకళ, శేషమని ఏఎన్ఎం వసంత తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట తహసీల్దార్‌గా శ్యాంసుందర్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చౌటుప్పల్ నుంచి బదిలీపై వచ్చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు ఆయకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

నిర్భయంగా తెలుగు జనపత్రిక

సూర్యాపేట

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-నాగారం

అంబేద్కర్ ఆశయ సాధనకు సాధించాలని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు అందరూ కలిసి రాజ్యాంగ నవనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సహకారంతో విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కుంటపల్లి సుధాకర్ వార్డు సభ్యులు మల్లెపాక సోమలక్ష్మి, చాగంటి మధుసూదన్, అనిల్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణహోమం సిగ్గుచేటు

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో 100 రోజులుగా మారణహోమం జరుగుతున్న వాటిని అడ్డుకట్ట వేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ విమర్శించారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లవుతున్నా నేటికీ భారతదేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. 100 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో మరణహోమం జరుగుతున్న ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా ఆందోళన చేస్తున్న ప్రధానమంత్రి నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు.మణిపూర్ రాష్ట్రంలో వందలకొద్దీ హత్యలు, మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నా ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర



ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్ర బీజేపీ పాలన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు.మణిపూర్ రాష్ట్రంలో వందల కొద్ది ఘటనలు జరిగాయని ఆ ఘటనలో అనేకమంది అత్యాచారాలకు గురయ్యారని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఆదివాసీ మహిళ అయినటువంటి రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగికదాడులకు పాల్పడిన బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని పేర్కొన్నారు.ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు బచ్చలకూర మంగమ్మ, అండం నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను పాటించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్‌హాల్ నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు.తెలంగాణ ఉద్యమసిద్ధాంతకర్త అని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని,సేవలను కొనియాడారు.జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందన్నారు.ఈసమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్ రామారావునాయక్, డీపీఓ యాదయ్య, డీటీడీఓ శంకర్, దయానందరాణి, టీఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ శ్యామ్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డీఈఓఅశోక్, ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనగారిన వర్గాల అభివృద్ధికి విద్యనే మూలం

- సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-కోదాడరూరల్

అణగారిన వర్గాల అభివృద్ధికి విద్యనే మూలమని సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. ఆదివారం భారతీయ తెలుగు ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం పై ఓ దీర్ఘ కవితను, బహుజన బావుటాపై మరో దీర్ఘ కవితను పట్టణంలో ఆవిష్కరించి మాట్లాడారు. కవులు కళాకారులు, కుల వృత్తుల వారిచేత దామెర రాములు రచించిన"నేను సావిత్రిబాయి పూలేను మాట్లాడుతున్నాను" వనపట్ల సుబ్బయ్య రచించిన"బహుజన బావుటా" దీర్ఘ కవితలను కవులు ఏ వృత్తుల వారి కోసం అయితే కవిత్వం రాశారో ఆయా వృత్తులకు చెందిన వారిచేత ఆవిష్కరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన ఈ రెండు పుస్తకాలకు సంబంధించి మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనతో పాటు మహిళా వికాసానికి అవిశ్రాంతం పోరాటం చేసిన మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని, అన గారిన వర్గాల అభివృద్ధికి విద్యనే మూలమని, మహిళా విద్యకు, బడుగుల విద్యపై తొలి చదువుల జ్యోతిని వెలిగించిన సావిత్రిబాయి పూలే మనకు ఆరాధ్యనీయులు, ఈ రెండు పుస్తకాలు ఈరోజు భారతదేశం అంతటా, అలాగే తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కూడా ఆవిష్కరణలు జరుపుకున్నాయని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, డాక్టర్ బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, రేపాకుల గురవయ్య, సట్టు నాగేశ్వరరావు, మాధవరావు, సత్యం, బడుగుల సైదులు బొల్లు రాంబాబు, స్వామి, జార్జి మొదలవారి పాల్గొన్నారు.



సోమయ్యకు ఇండ్ల నిర్మించి ఇచ్చిన ఆరాధ్య ఫౌండేషన్

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన దుర్సోజు సోమయ్య పేద కుటుంబమని తెలుసుకొని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఇల్లు నిర్మించి ఇచ్చారు. ఆదివారం ఇంటి నిర్మాణం పూర్తయిన సందర్భంగా గృహప్రవేశాన్ని ప్రారంభించే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేదల కష్టసుఖాలను తెలుసుకొని వారికి బాసటగా నిలిచేందుకు ప్రవేశపెట్టిన సంస్థ యే ఆరాధ్య ఫౌండేషన్ అన్నారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోనూ దొరకదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు పాశం మధుసూదన్‌రెడ్డి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు మల్లెపాక ఎలేందర్ నాగరాజు, ప్రసాద్, సురేషు, వెంకన్న, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారిపై అనధికారికంగా మట్టి టిప్పర్లు తిరుగుతూ రోడ్డును గుల్ల చేస్తున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి అడ్డుకున్న సంఘటన ఆదివారం జరిగింది. మండల పరిధిలోని కూచిపూడి తొగర్రాయి సబ్ స్టేషన్ వరకు ఉన్న ప్రధాన రహదారి అప్పట్లో గుంతల మయంగా ఉండడంతో ఇటీవల కోటి రూపాయలకుపైగా ఖర్చుపెట్టి నూతనంగా వేసిన ఆర్ అండ్ బి రోడ్డుపై ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న మట్టి టిప్పర్లు రోడ్డును గుల్ల చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తు గ్రామస్తులు వాటిని అడ్డుకున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు పక్కన మట్టి కూడా పోయలేదని వాటిపై అధిక లోడుతో లారీలు అతివేగంగా తిరగడం వలన రోడ్డు గుల్లవుతుందని ఇప్పటికే గుంతలు ఏర్పడుతున్నాయని, రోడ్డు పగుళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిగుండా కూచిపూడి నుండి త్వరగా కోదాడకు చేరుకోవచ్చని తెలుపుతున్నారు. అధికారులు స్పందించి ఎటువంటి పర్మిషన్లు లేకుండా అధికలోడుతో వస్తున్న వాహనాలను అడ్డుకట్ట వేయాలని, రహదారి వెంట మట్టిని ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ఎవరు స్పందించలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.





9న జరిగే మహా పడావోను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న కలెక్టరేట్ ఎదుట జరిగే మహా పడావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలు తెచ్చాడని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమాయనం, బొగ్గు, ఓడరేవులు, ఆయిల్, రోడ్లు, ప్రభుత్వ భూములను కారుచౌకగా గుజరాత్ మిత్రులకు అమ్మేశారంటూ ఆయన విమర్శించారు.పేరుకు స్వదేశీ నినాదాలు, చేతల్లో విదేశి కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాక లక్ష్మీ శీలం శ్రీనివాస్, సోమపంగి రాధాకృష్ణ, సిమెంట్ క్లస్టర్ కన్వీనర్ వట్టెపుసైదులు, ఎం.ముత్యాలు, యాతాకుల వెంకన్న, ఎం.శేఖర్, వజ్జె సైదులు, బి.స్వరాజ్యం, రన్‌మియా, తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్రీ లెక్చరర్‌ను వెంటనే నియమించాలి

- బోధన లేకుండా ఉత్తీర్ణతపై అనుమానాలు
- ఏడాదిన్నర కింద కాళీ అయిన పోస్ట్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఏడాదిన్నర కాలంగా పోస్ట్ ఖాళీ గా ఉన్నపటికీ భర్తీ చేయకపోవడం పట్ల అధికారుల పై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లెక్చరర్ లేకున్న ఉత్తీర్ణత సాధించడం తో పై తరగతుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు.కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 22మంది, రెండవ సంవత్సరంలో 20మంది విద్యార్థులు ఉన్నారు.2022 జనవరి నుండి ఇప్పటికి లెక్చరర్ లేరనీ వెంటనే లెక్చరర్ పోస్టు భర్తీ చేయాలని లేదా కాంట్రాక్టు పద్ధతిలో నైనా తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. లేనిచో విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.



తొలి,మలి దశ ఉద్యమకారునికి నివాళులు

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

తొలి,మలి దశ ఉద్యమకారులు కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్,చింతలపాటి భరత్‌మహజాన్,అనంతులయాదగిరి, లక్ష్మీ కాంతమ్మ, కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రు నాయక్, నాగరాజు,డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ వరుణ్, సీనియర్ అకౌంటెంట్ శ్రావణ్‌కుమార్,గౌస్ పాల్గొన్నారు.

సాంబశివుని జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆదివారం యాదవసంఘం ఆధ్వర్యంలో కొనపురి సాంబశివుని 56వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పిస్తూ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు పయాముల వెంకన్న, కడెం మల్లయ్య, ఫణికెర యాదగిరి, చిలుకల లింగయ్య, భేతు సోమయ్య, వేల్పుల లింగయ్య, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, కిరణ్, స్వామి, రాము, జి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం

నవతెలంగాణ-అర్వపల్లి

హర్ ఘర్ తిరంగా 2.0 లో భాగంగా తపాలా శాఖ ఆధ్వ ర్యంలో ప్రతి పోస్టాఫీస్ జాతీయ జెండాలను విక్రయించనున్నట్టు సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేష్ తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టాఫీస్‌కు వెళ్లి రూ.25 చెల్లించి జాతీయజెండాను కొనుగోలు చేయవచ్చన్నారు.పోస్టాఫీస్‌కు వెళ్లలేని వారు ఆన్‌లైన్‌లో www.epostoffice.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆగస్టు 12వ తేదీ వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వారికి పోస్టాఫీసు ద్వారా జెండాను పొందవచ్చని పేర్కొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-మోతె

మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహించే గ్రామపంచాయతీ కార్మికుల శిబిరంలో మామిండ్లగూడెం, కొత్తగూడెం సర్పంచులు చెరుకుపల్లి ఎల్లయ్య, దొంతుల శ్రీలత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర,మండల ఉపాధ్యక్షులు ఐతపోయిన పరుశరాములు, నవీలనాగరాజు, గౌరవ సలహాదారుడు జలగం తిరుపతయ్య ,పొడపంగి లక్ష్మీనారాయణ, టి.అక్కులయ్య శాంత,చాంది పాల్గొన్నారు.

ఐక్యతగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

- లారీ ఓనర్స్ అసోసియేషన్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

లారీ ఓనర్స్ ఐక్యతతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందామని పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా 16వసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతుల కృపాకర్ తెలిపారు.ఆదివారం స్థానిక ఐఎంఏ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లారీ ఓనర్స్ అసోసియేషన్ పట్టణ నూతన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అందరూ సంఘటితంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుందామని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల నిర్వహణకు అధికారులుగా కక్కిరేణి చంద్రశేఖర్, కొత్త ఆంజనేయులు, కందిబండ శేఖర్‌బాబులు వ్యవహరించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ పట్టణఅధ్యక్షులుగా అనంతుల కృపాకర్, ఒకటో



ఉపాధ్యక్షులుగా ఎలుగూరి రాంబాబు, కోశాధికారిగా అనంతుల శ్రీనివాస్, రెండో సహాయకార్యదర్శిగా రాచకొండ రాములు ఎన్నికయ్యారు. ఎన్నికలు నిర్వహించగా రెండో ఉపాధ్యక్షుడిగా గుండారపు వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుండు సురేష్, ఒకటో సహాయ కార్యదర్శిగా ఆవిరి మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా పిన్ని శ్రీనివాస్‌లు గెలుపొందారు. ఈ సందర్భంగా 16వ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతుల కృపాకర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్లు పాల్గొన్నారు.

యర్రవరం భూములకు రెక్కలు

- బాల ఉగ్రనర్సింహాస్వామి స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు
- రూ.మూడు కోట్లకు పైగా భూముల ధరలు
- ఆనందంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు
- ఆలయాన్ని సందర్శించిన ఆర్డీఓ సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలోని భూములు కోట్లల్లో ధరలు పలకడంతో భూములకు రెక్కలు వచ్చాయి. ఒకప్పుడు యర్రవరం గ్రామం అంటే ఎవరికి తెలియదు కానీ గ్రామంలోని దూళ్ళగుట్టపై బాల ఉగ్ర నరసింహ స్వామి స్వయంభుగా కొలువు తీరడంతో ఇలా జరిగిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఒకప్పుడు 30 లక్షలు ఉండే భూములు ప్రస్తుతం మూడు కోట్లకుపైగా అమ్ముడు పోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం గణపవరం గ్రామానికి చెందిన ఓ రైతు ఎర్రవరం గ్రామానికి సమీపంలో ఉండడంతో ఆ ఎకరాన్ని అమ్మగా కోటీ 80 లక్షల రూపాయలు రావడంతో గ్రామంలో మూడు ఎకరాల కోన్నాడని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలుపుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా దేవాలయానికి రావడంతో రోడ్డు వెంబడి దుకాణాలు ఏర్పాటు చేయడం కొంతమంది వారికి వసతులు ఏర్పాటు చేయడం కోసం మరి కొంతమంది వాహనాలు పార్కింగ్ కోసం వారి వ్యాపార అభివృద్ధి కోసం భూములను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం భూములు అమ్మడం కొనడం నిరుత్సాహంగా ఉందని యర్రవరం గ్రామంలో అమాంతం పెరగడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో భూములు అనేకమంది చేతులు మారాయి. ఏది ఏమైనా గాని భూములు అధిక ధరలు పలకడం గ్రామ అభివృద్ధి చెందడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో లక్ష కు పైగా భక్తులు హాజరైనట్లు కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలుపుతున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు



నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎప్పటికప్పుడు శానిటైజ్ చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆర్డీవో సూర్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నాగేంద్ర, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్రకి ముఖద్వారంగా,జాతీయ రహదారిపై ఉన్న కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పై అసెంబ్లీ సమావేశాల్లో ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రస్తావించారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకి విజ్ఞప్తి చేశారు. కోదాడ పెద్ద చెరువుతోపాటు కొమరబండ చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు చేసి ఈ రెండు చెరువుల అభివృద్ధిచేయాలని, మంత్రి కేటీఆర్ గారు కోదాడ పట్టణాన్ని దత్తత తీసుకోవాలని సభలో విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ముప్పై పడకల ప్రభుత్వ వైద్యశాలను తన అభ్యర్ధన మేరకు వంద పడకల వైద్యశాలగా మార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కోదాడ ప్రాంతం నుండి క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులు ఉన్నారని, క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని సంబంధిత మంత్రిని కోరారు. కాగా నియోజకవర్గ అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ ప్రస్తావించిన ప్రతిపాదనలకు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ స్పందించి చెరువుల సుందరీకరణ, స్టేడియం ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్‌వాహనాల వినియోగాన్ని పెంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పెట్రోల్ వాహనాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని ఎంఎల్సీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జే ఎస్ ఆర్ గ్రీన్ ఎనర్జీ ఎలెక్ట్రిక్ మోటార్స్ షో రూం, సర్వీసింగ్ సెంటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎలెక్ట్రిక్ స్కూటర్లు ద్వారా వాహన కాలుష్యంతో పాటు వినియోగదారులకు పెట్రోల్ ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మైలేజ్ ఇచ్చే వాహనాలు మార్కెట్ అందుబాటులో వచ్చాయని వాటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షో రూం నిర్వాహకుడు పాశం జనార్ధన్‌రెడ్డి , పాశం సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తమ షోరూం లో ప్రముఖ



బ్యాటరీ కంపెనీల వాహనాలు అందుబాటులో ఉన్నాయని, వాటికి సర్వీసింగ్ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ క్రీడకు మరింత వన్నెతేవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కబడ్డీ క్రీడకు మరింత వన్నె తెచ్చేందుకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కృషి చేస్తుందని అసోసియేషన్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ చందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణం లోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా కబడ్డీ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసి జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాబోయే రోజుల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాల నిర్వహించి ప్రోత్సహిస్తామన్నారు. క్రీడాకారులంతా కబడ్డీ క్రీడ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నామ నరసింహారావు ,ఉపాధ్యక్షులు సిఐ లాల్ మహ్మద్, షేక్ ఇమామ్, ఎస్.వెంకటేశ్వర్లు, రాజుల యాదగిరి, సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ పీడీ వినేపెల్లి శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సీఈఓ ఎస్ఎస్ రావు, జాతీయ క్రీడాకారులు సిఐ గోపి, రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి, సునీల్ కుమార్, కే శివ నాథ్ రెడ్డి, ముస్తఫా కబడ్డీ మాజీ క్రీడాకారులు, పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల పలు సంఘాల నాయకులు ఆదివారం పట్టణంలోని గ్రంథాలయంలో సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విప్లవోద్యమం ఉవ్వెత్తున ఎగసిపడటంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కీలకపాత్ర పోషించారు అని ఆయన సేవలను కొనియాడారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో రాయపూడి చిన్ని తెలంగాణ ఉద్యమకారుడు ముత్తవరపు రామారావు, భారత్ బచావో కన్వీనర్ డీఎస్ స్వామి, జనవిజ్ఞాన వేదిక నాయకులు జి ఎల్ ఎన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు రామ నరసయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ హనుమంతరావు, టి పి టి ఎఫ్ నాయకులు తదితరులు ఉన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

గుండాల: ఈనెల 13వ తేదీన రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జైగౌడ్ ఉద్యమ రాష్ట్ర కార్యదర్శి గూడ మధుసూదన్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన మండలంలోని సుద్దాల గ్రామంలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జైగౌడ్ ఉద్యమం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దంతూరి శ్రీనివాస గౌడ్,గౌడసంఘం అధ్యక్షుడు యామగాని వెంకటేశ్‌గౌడ్,నాయకులు బత్తిని ఐలయ్యగౌడ్,దంతూరి మల్లయ్య గౌడ్, గడ్డమీద సోమయ్యగౌడ్, బత్తిని మహేష్‌గౌడ్,గూడ అమరేందర్‌గౌడ్,నవీన్‌గౌడ్,చిన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం గొల్ల గుడిసెలు గ్రామంలో చుక్కల యాదగిరి తండ్రి ఐక్కయ్య ఆరోగ్యం క్షీణించింది. అతను నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు అట్టి హాస్పటల్ అయ్యే ఖర్చును 4 లక్షల ఎల్‌ఓసిని ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కల్నే భాస్కర్ ఉపసర్పంచ్ చిర్రమైన పాపయ్య, చుక్కల మల్లేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



బహుజన సాహిత్యాన్ని కాపాడాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

బహుజన సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ తెలిపారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిపూలే రచనల ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈ రచనల పట్ల వి.సుబ్బయ్య బహుజన బావుట, డాక్టర్ దామెర రాములు, నేను సావిత్రిబాయిపూలే మాట్లాడుతున్నానని రూపొందించారు. దీంతో ఆయన కుమ్మరి వృత్తిదారుడు సిలివేరు యాదయ్య చేతులమీదుగా వీటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుండలు చేసే నా చేతులతో ఈ రచనలను ఆవిష్కరించడం గర్వంగా ఉందని వృత్తిదారుడు సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి జీవన విధానానికి మట్టి కుండల పాత్ర వెలకట్టలేనిదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు వీరయ్య, కృష్ణయ్య, శేఖర్, ఊషయ్య, నర్సింహా, గాలయ్య, మారయ్య, అంజయ్య, జంగయ్య, సత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.

హనుమాపురంలో రూ.కోటి అభివృద్ధి పనులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో మండలంలోని హనుమాపురం గ్రామంలో సుమారు కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు భువనగిరి వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే సహకారంతో హనుమాపురం గ్రామంలో రూ.60 లక్షలతో సీసీరోడ్డు పనులుచేపట్టామన్నారు.సీసీరోడ్డు పనులు చేపట్టడం వలన వర్షాకాలంలో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ఉపయోగపడిందన్నారు.గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మరుగునీరు ప్రవహించకుండా సుమారు రూ.40 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులు చేపట్టామని తెలిపారు.గౌడ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే రూ.5 లక్షలు మంజూరు చేశారన్నారు.పైళ్ల ఫౌండేషన్ సహకారంతో గ్రామంలో పలువురికి ఆర్థికసాయం అందజేశామన్నారు.హనుమాపురం అభివృద్ధికి కృషిచేసిన భువనగిరి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన పెద్దగోని రమేశ్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్‌కు చెందిన బీజేపీ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పెద్దగోని రమేశ్‌గౌడ్ ఆదివారం ఏఐసీసీ జాతీయ కార్యదర్శులు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, రోహిత్ చౌదరి సమక్షంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మాణిక్‌రావుఠాక్రే మాట్లాడుతూ రమేశ్‌గౌడ్ లాంటి వారు కాంగ్రెస్‌కు అవసరమని, ఆయనకు పార్టీలో మంచి పదవి కల్పిస్తామని హామీ ఇచ్చారు.



జనాభా ప్రతిపాదికన ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ-రామన్నపేట

దేశంలో, రాష్ట్రంలో ప్రధాన కులంగా ఉన్న యాదవులకు రానున్న ఎన్నికల్లో జనాభా ప్రతిపాదికన రానున్న ఎన్నికల్లో సీట్లు ఇవ్వాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు అయోధ్యయాదవ్, జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు ఆనంద్‌యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు చందు వంశీ యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో విద్యావేత్త తిరుగుడు మల్లికార్జున్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం అఖిలభారత యాదవ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యరంగంలో వెనుకబాటుకు గురవుతున్న యాదవులు చైతన్యంతో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి యాదవ గొర్రెల కాపరికి పెన్షన్ ఇవ్వాలని, పిడుగు, పాము, తేలు కాటుకు గురైన జీవాల మంద కోసం తుమ్మ, రాగి, వేప చెట్లు ఎక్కి మంద కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చెట్లపై నుండి పడి మరణించిన యాదవ కాపరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంత ఆడబిడ్డ బెల్లి లలిత యాదవ్, కోనపురి ఐలయ్య జ్ఞాపకార్థంగా యాదాద్రి భువనగిరి జిల్లా పేరును బెల్లి లలిత - సాంబశివుడి జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు.అనంతరం ఈనెల 13న హైదరాబాదులో నిర్వహించే యాదవ యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ దోమల సతీష్, ఉత్తటూరు పాల సంఘం చైర్మెన్ జంగిలి నర్సింహ, నాయకులు ముక్కామల దుర్గయ్య, నీల ఐలయ్య, కడారి స్వామి యాదవ్, కల్లూరి నాగేష్, గోగు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన బలరాం, బోయిని ఆనంద్, జంగిలి నర్సింహ, పోషబోయిన మల్లేష్, శేషు, నోముల సైదులు, సల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డి గూడెంలో స్వచ్ఛభారత్

బొమ్మలరామారం :మండలంలోని ధర్మారెడ్డిగూడెం(మైసిరెడ్డిపల్లి) గ్రామంలో ఆదివారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎంఎస్ మేనేజింగ్ డైరెక్టర్ మాదిరెడ్డి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ దాసరి కొండల్‌రెడ్డి, నోముల మల్లారెడ్డి మాట్లాడారు.గ్రామాలలో స్వచ్ఛభారత్‌లో యువత ముందుండాలని కోరారు.గ్రామాలు పచ్చదనంగా ఉండాలంటే స్వచ్ఛభారత్ నిర్వహించాలని, యువకులను కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ కాటేపల్లి చంద్రారెడ్డి, ఓంసాయి ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి నరేందర్‌రెడ్డి, దాసరి ఇంద్రసేనారెడ్డి, దాసరి సురేందర్‌రెడ్డి, కాటేపల్లి పవన్‌కుమార్‌రెడ్డి,ఫకీరు శ్రీనివాస్‌రెడ్డి, దాసరి దయాకర్‌రెడ్డి, మాదిరెడ్డిమల్లారెడ్డి,మర్రిమల్లారెడ్డి,మర్రి జంగార్ రెడ్డి, దాసరి సందీప్‌రెడ్డి, మాదిరెడ్డిఅంజిరెడ్డి, మాదిరెడ్డి ముత్యంరెడ్డి,మాదిరెడ్డికృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు రాము పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నూతన జాతీయ విద్యా విధానానం2020ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు , బుర్ర అనిల్,వనం రాజు డిమాండ్ చేశారు.రాష్ట్ర శాసనసభలో నూతన జాతీయ విద్యా విధానం అమలుపరచకుండా శాసనసభలో తీర్మానం చేయాలని,సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న సమరభేరి సైకిల్ యాత్ర ఆలేరు పట్టణకేంద్రానికి ఆదివారం చేరుకుంది.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ 9 ఏండ్లలో తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర విభజన హామీలో భాగంగా ఇప్పటికి గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు.తెలంగాణ విద్యారంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షధోరణిగా వ్యవరిస్తుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కరోనాకాలంలో ఎలాంటి చర్చ లేకుండానే నూతన జాతీయ విద్యావిధానాన్ని మంత్రిమండలి ఆమోదంతో అమల్లోకి తీసుకొచ్చారని చెప్పారు.మొత్తం విద్యా విధానం భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఉందన్నారు.ఫెడరల్ వ్యవస్థను బలహీన పరుస్తుందని, ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యపై రాష్ట్రాల అభిప్రాయం తీసుకోకుండానే ఈ విద్యావిధానాన్ని అన్ని రాష్ట్రాల మీద రుద్దే ప్రయత్నం జరుగుతుందని వివరించారు.వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిర్గతంగా వ్యతిరేకిస్తున్నా కేంద్రానికి చీమకుట్టినట్టు లేదన్నారు.తెలంగాణ రాష్ట్రానికి తొమ్మిదేళ్లలో కొత్త విద్యా సంస్థలు ఇవ్వడంలేదని,ఒక్క మెడికల్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ స్కూళ్లు ఇవ్వలేదన్నారు. విభజన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చలేదని చెప్పారు. విశ్వవిద్యాలయలకు యూజీసీ నుంచి రావాల్సినటువంటి నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయడం లేదని ఆరోపించారు.వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని మోడీ ప్రభుత్వం జియో అనే ముఖేష్ అంబానీ మొన్నటి వరకు అడ్రస్ లేని యూనివర్సిటీకి వెయ్యి కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ విద్యారంగం పట్ల కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివక్ష ధోరణి తో వ్యవహరిస్తుందని తెలియజేశారు. శాస్త్రీయ దృక్పథం కలిగిన పాఠ్యాంశాలను తొలగించి మూఢనమ్మకాలను ఇతిహాసాలను పురాణాలను పాఠ్యాంశాల్లో పెడుతున్నారని, మతతత్వ బావా జాలని నింపడం కోసమే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చిందన్నారు.యాత్రకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్, కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర సభ్యులు దూపటి వెంకటేష్ ,ఆవాజ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటిపౌల్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డమాను విప్లవకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దాసి శంకర్,వివిధ ప్రజా సంఘాలు,ఎమ్మార్పీఎస్ నాయకులు గూడెపు మధు, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు.యాత్రలో ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర బృందం సభ్యులు కాసుల నరేష్ చింతల శివ, కందుల నాగరాజు,లావుడియా రాజు, వేముల నాగరాజు, ఈర్లరాహుల్, మేకల జలంధర్,రాయమోజు రమణ, బుగ్గ ఉదయ్, పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయి, పెరిక రాజేష్, వంశీ, రాకేష్, కుతాడి నరేష్లు పాల్గొన్నారు.

గద్దర్ మృతితో చిన్నబోయిన భువనగిరి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా యుద్ధనౌక గాయకుడు రచయత గద్దర్‌కు ఉన్న భువనగిరి సంబంధాలను నెమరు వేసుకుంటూ ఆయన మృతితో యాదాద్రి భువనగిరి జిల్లా చిన్నబోయింది.గద్దర్ కు భువనగిరికి ఎనలేని ప్రేమ, అభిమానాలు, గౌరవాలు ఉన్నాయి. భువనగిరి రేడియో ఆర్టిస్టులుగా ఉన్న బర్రె రత్నం సుక్క సత్తయ్య బుర్రకథ దళంలో గద్దర్ రేడియో ఆర్టిస్ట్‌గా పని చేశారు."యూనివర్సిటీలో చదువు పూర్తయిన తర్వాత భువనగిరి పట్టణంలోని కెనరా బ్యాంకులో 1980 దశకంలో క్లర్క్‌గా పని చేశారు.అప్పటికే మాభూమి, రంగుల కల సినిమాలలో పాటలు రాసి పాడడంతో ఈ ప్రాంత వాసులకు సుపరిచితులయ్యారు.1985లో నక్సలైట్ పార్టీ తరపున భువనగిరికి జననాట్యమండలి లో ఉంటూ పాటలు పాడటానికి వచ్చారు. 1987లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభకు గద్దర్ భువనగిరి శివారు ప్రాంతమైన గ్రామానికి వచ్చారు . ఆ విషయము పోలీసులు భువనగిరి పట్టణ చుట్టుబొట్టు పహారా కాయడంతో తనను అరెస్టు చేస్తారన్న విషయం ముందే పసికట్టి అక్కడ నుండి తప్పించుకుని వెళ్ళిపోయారు. భువనగిరిలో నిర్వహించిన టాటా వ్యతిరేక రాష్ట్ర మహాసభకు ముఖ్యఅతిథిగా భువనగిరికి విచ్చేసి గంజిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. జూనియర్ కళాశాలలో నదీ జలాల సమస్యపై ఏర్పాటు చేసిన సభకు పోలీసులు ముందుగా అనుమతి ఇచ్చి తర్వాత రద్దు చేశారు అయినా భువనగిరికి వచ్చిన గద్దర్ జూనియర్ కళాశాల గేటు మీద నుండి దుంకి వేదిక మీద తెలంగాణ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యను ,ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి సమస్యపై పాటలు పాడడంతో ప్రజలు ఒక్కసారిగా గేట్లు తీసుకొని వచ్చారు. తెలంగాణ సాయుధరైతంగా విప్లవకారుడు వామపక్ష అభ్యుదయ వాది జైని మల్లయ్య వేదిక ఎక్కి మాట్లాడుతూ ఇతర పర్యావరణ జల సాధన రాష్ట్ర నాయకులను వేదిక మీదికి పిలిచారు. పోలీసులు ఏమి చేయకుండా నిమ్మకుండిపోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కొరకు మలిదశ ఉద్యమంలో భాగంగా భువనగిరి వర్తక సంఘంలో నిర్వహించిన సమావేశానికి అకస్మాత్తుగా గోసి గొంగడి వేసుకొని స్థానిక సాయిబాబా గుడి వద్ద నుండి జాతీయ రహదారి గుండా పాటలు పాడుకుంటూ వెళుతుండడంతో వందలాదిమంది ప్రజలు ఆయన సభా వేదిక వరకు నడిచారు. స్థానిక ఇండియన్ మిషన్ స్కూల్లో భువన సాహితీ మండలి సమావేశాలకు, సాహితీ మిత్ర మండలి తరపున నిర్వహించిన సమావేశాలకు వచ్చారు. మిత్ర మండలి తరపున నిర్వహించిన కార్యక్రమంలో పలుమార్లు రహస్యంగా వచ్చి పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సందర్భంగా తెలంగాణ జన సమితి పేరుతో నిర్వహించిన సమావేశాలకు సభలకు వచ్చి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపారు. కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు నిర్వహించిన తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి వచ్చి తన ప్రసంగాన్ని చేస్తూ ఆటపాట ఆడి ప్రజలను ఉత్తేజపరిచారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన టీమాస్,కేవీపీఎస్, బీఎల్ఎఫ్ సభలకు ఆయన వచ్చి సమాజంలో ఉన్న కులానిచ్చెనమెట్లను నాటిక ద్వారా ప్రజలకు వివరించారు.ఈ ప్రాంతంలో మృతి చెందిన మావోయిస్టులు, మావోయిస్టులో పనిచేసే జన ప్రవంతిలో కలిసిన నాయకులు హత్యకు గురైన వారి అంతిమయాత్రలో పాల్గొని అమరవీరుల గేయాలను పాడారు. స్వాతంత్ర్య సమరయోధులు జైనిమల్లయ్యతో గద్దం కు ప్రత్యేక అనుబంధం ఉండేది.పలు ప్రజా ఉద్యమాలలో ఆయనతో కలిసి పాల్గొన్నారు. జైనిమల్లయ్య మృతి చెందినప్పుడు గద్దర్ అక్కడికి వచ్చి నివాళులర్పించి పాటలు పాడారు.

మృతికి సంతాపం

గద్దర్ గుర్తుకు సంతాపంగా భువనగిరి ప్రిన్స్ కార్నర్ వద్ద వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు కొలుపుల వివేకానంద,చల్ల గురుకుల రఘుబాబు, పాల్గొన్నారు.

గద్దర్ మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం

ప్రజా సమస్యలపై ఆటాపాట ద్వారా ప్రజలను చైతన్యం చేసి వామపక్ష ఉద్యమాలు, సామాజిక ఉద్యమాలను బలపరచడంలో గద్దర్ చేసిన కృషి చాలా గొప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. జానపద



సాహిత్యాన్ని ,పల్లె బాణీలను ఆకట్టుకునే విధంగా రాష్ట్రంలో ఒక ప్రత్యేకతను కళాకారుడిగా ,విప్లవకారుడిగా శ్రమించిన గద్దర్ లేని లోటు తీర్చలేనిదని ,వారి మృతికి సిపిఎం యాదాద్రి భువన జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ ప్రజాయుద్ధనౌక లోటు తీర్చలేనిదన్నారు.

భువనగిరిరూరల్ : ఉద్యమ గళం మూగబోయిందని, ప్రజా యుద్ధనౌక గద్దర్ గారు కన్నుమూశారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయనకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలను వేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయనతో నాకు మంచి అనుబంధం ఏర్పడిందన్నారు. నా పోరాటానికి ఆయనే స్ఫూర్తి అన్నారు. జన నాట్యమండలి వ్యవస్థాపకుల్లో గద్దర్ ఒకరు అన్నారు. తెలంగాణ ఉద్యమ గళం అయిన గద్దర్ స్మృతిలో ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను.

ఆలేరుటౌన్: గద్దర్ మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్,మాజీ సింగిల్ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి మొరిగాడి రమేష్, సిపిఐ ఎం నాయకులు మొరిగాడి మహేష్, మొరిగాడి అజయ్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు యేలుగల కుమారస్వామి, ఎల్లాంల వెంకటేష్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్‌షానూర్‌బాబా, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు ఎలుగల శివ, కాసుల నరేష్, బోనగిరి గణేష్, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మార్పుతో ఆలేరు అభివృద్ధి

- 9ఏండ్ల దగాపడ్డ తెలంగాణ
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆలేరు అభివృద్ధి చెందుతదని రెండుసార్లు బీఆర్ఎస్‌కు ఓటేస్తే వేస్తే స్థానిక ఎమ్మెల్యే రూ.కోట్లు సంపాదించిందని.. ఆలేరు అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి మార్పు చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం మండలంలోని మందనపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ముందుగా గ్రామంలో డోర్ వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 ఏండ్లవుతున్నప్పటికీ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.రాష్ట్రంలో యువతను మందుకు అలవాటు చేసి బానిసలాగా బతికే విధంగా చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోని అమ్మకు ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చి వారికి బహుమతి ఇవ్వాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వస్తే ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలిస్తామని సూచించారు.పెన్షన్‌దారులకు రూ.4000 అందజేస్తామని విజ్ఞప్తి చేశారు.ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతి ఒక్కరూ ఆలోచించి సేవ చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ ,మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,టౌన్ అధ్యక్షుడు ఎజాస్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల వెంకటేష్, సభాధ్యక్షులు కడకంచి సిద్ధులు, పీఏసీఎస్ డైరెక్టర్ కట్టెగుమ్మల సాగర్‌రెడ్డి,జిల్లా నాయకులు ఉప్పలయ్య ,దూసరిమురళి, ఉట్కూరి అంజయ్య, చిలుకు కిష్టయ్య, గాజుల దశరథ,శివశంకర్ పాల్గొన్నారు.

కోఆపరేటివ్ బ్యాంక్ భవన ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీబీ చైర్మెన్



నవతెలంగాణ-రాజపేట

మండలానికి ఇటీవల కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంకుకు సంబంధించిన భవన ఏర్పాట్లను ఆదివారం మండలంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆలేరు మండలం చెందిన సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంతు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం టీ స్టాల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలేరును స్థానిక ఎమ్మెల్యే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పిసిసినాయకులు బీర్ల అయిలయ్య దళిత బంధు పథకం కింద ముడుపులు తీసుకున్నారని అర్ధరహిత ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.ఆధారాలు లేని ఆరోపణ చేసినట్లయితే ఖబర్దార్ ఐలయ్యని హెచ్చరించారు.నీ చరిత్ర ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు.స్వెక్టా కంపెనీని నిలువునా ముంచిన ఘనత నీకే దక్కుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, సంధిలా భాస్కర్‌గౌడ్, వెంకట్రామిరెడ్డి గొల్లపల్లి రామిరెడ్డి, పల్లె సంతోష్‌గౌడ్, డొంకెన మహేందర్, మరల నాగరాజ్ ,గుంటి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి ,కరీం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



2018ఎన్నికల్లో తో పాటు మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు.ఆదివారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు దళితబంధు,గిరిజనులకు గిరిజనబంధు ఇస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు.చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేస్తామని,భు నిర్వాసితుల సమస్యల పరిష్కారం చేస్తామని,చండూరు రెవెన్యూ డివిజన్‌లో కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.చెడిపోయిన వివిధ రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైనారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.మునుగోడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరుతూ త్వరలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బస్సుయాత్ర చేపట్టనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ ఎర్రం సుదర్శన్,నాయకులు ముత్యాల విజయకుమార్,వలిగొండ మాధవ్, పగిళ్ల రవీందర్, భిక్షం పాల్గొన్నారు.

శాసనసభలో పద్మశాలీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరిన భట్టివిక్రమార్క

ఆలేరుటౌన్: తెలంగాణ కాంగ్రెస్ సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి విచ్చేసినప్పుడు రఘునాథపురం లో, ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పేదవారైనటువంటి పద్మశాలీలకు,రైతుల మాదిరిగానే ఉచిత కరెంటును వారి మొగ్గాలను నడుపుకొనుటకు కేటాయించాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేశ్ కోరారు. ఇటీవల తిరిగి డాక్టర్ కుడుదుల నగేష్ భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు.శాసనసభలో ప్రస్తావించి ఉచిత విద్యుత్ అమలయ్యేలా చూడాలని గుర్తు చేస్తూ హైదరాబాదులో వినతిపత్రం అందజేశారు.ఆదివారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అసెంబ్లీలో ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చించాలని భట్టి విక్రమార్కను కోరారు.ఈమేరకు భట్టివిక్రమార్క అసెంబ్లీ సమావేశంలో ఈవిషయమై కేసీఆర్‌తో చర్చించారు.పద్మశాలీల తరపున డాక్టర్ కుడుదుల నగేశ్ భట్టివిక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రభుత్వం మొండివైఖరి నశించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరి నశించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు అన్నారు. ఆదివారం సమ్మెలో భాగంగా కార్మికులు భువనగిరి మండలకేంద్రంలో అర్ధనగ్నంగా ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలయ్య స్వామి, ఎల్లేష్ , కోటేశ్ , స్వామి, ఆంజనేయులు, అనితా పాల్గొన్నారు.

బీబీనగర్ : జీపీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ గాడి శ్రీనివాస్, నాంపల్లి భాస్కర్, పాశం బాలయ్య, సిలివేరు రమేష్, గుర్రం మార్కండేయ, మునిగళ్ళ స్వామి, సుధాకర్, కుమారస్వామి ,యాకరి లింగం, బాలస్వామి, పోచయ్య, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు డి.రామనర్సయ్య, ఉపాధ్యక్షులు బి. బాలరాజు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, బి.నర్సింహ, సహాయ కార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, ఎ.నవీన్, కార్యవర్గ సభ్యులు జి.స్వప్న, జగత్ రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు కంచుకోట బహదూర్‌పేట

ఆలేరుటౌన్ :ఆలేరు పురపాలక సంఘంలోని బహుదురుపేట కాంగ్రెస్‌కు కంచుకోట అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డు బహదూర్ పేటలో బీర్ల ఐలయ్య సమక్షంలో బీఆర్ఎస్‌కు చెందిన వట్టిపల్లి సిద్దిమల్లయ్యతో పాటు ఆదివారం వివిధ పార్టీల నుండి సుమారు 200మంది కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు,మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య మంగళారతులతో పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు.బహదూర్‌పేట కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆశోక్, మాజీ సర్పంచ్ కూల నర్సింహులు, ఎంపీ.ఎజాజ్,కే.వెంకటేశ్వర్లురాజు, ఎస్. పద్మా వెంకటస్వామి , ఉప్పలయ్యఆజయ్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

యోగసాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ప్రముఖ యోగా గురువు సిద్ధరాజు తపోధనగిరి స్వామీజీ ఇటీవల పరమపదించడంతో ఆయన జ్ఞాపకార్థం భానుపురి ఉన్నత యోగ సాధన మండల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో ఆధ్యాత్మికతకు,యోగ కు అనేకమంది ప్రాముఖ్యత ఇస్తున్నారని ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ , కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ, జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఖమ్మం పాటి రేణు బాబు భానుపురి ఉన్నత యోగ సాధన మండలి సభ్యులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు, చల్లమల్ల నర్సింహ, రామసాని వెంకట్‌రెడ్డి, యామారామ్మూర్తి, కందిమళ్ళ రమేష్, ఇందిర, ప్రేమలత, లక్ష్మి మొరిశెట్టి సుధ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన దేశానికి సిగ్గుచేటు

నవతెలంగాణ-భువనగిరి

యునైటడ్ చర్చస్ అసోసియేషన్ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా జరుగుతున్న సంఘటనలపై పట్టణ క్రైస్తవ చర్చిల తర్పున పట్టణంలోని క్రిస్టియన్ గాస్పల్ చర్చి వద్ద నిరసన సభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ ప్రసాద్‌జులుస్, రెవ.జాన్సన్, ప్రసాద్, బట్టు.ప్రేమ్ కుమార్, కాస్పరాయు,ఆనంద్‌రావు,ప్రకాష్‌పావు, గ్యాస్పల్ చర్చి పాల్గొన్నారు.



సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ యూనియన్ ఎన్నికలు ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగాయి.ఎన్నికల్లో అధ్యక్షునిగా రాందేవి ఆదినారాయణ, ఉపాధ్యక్షునిగా యస్ కె అక్బర్, ప్రధాన కార్యదర్శిగా పల్స మహేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాందేవి ఆదినారాయణ మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షునిగా ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం కోసం యూనియన్‌ను ముందుండి నడిపిస్తానని, సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పి.శ్రీనివాసులు, కె.నాగిరెడ్డి, యూసుఫ్, రాజు, ఆర్గనైజర్స్ సారయ్య సైదిరెడ్డి, రాకేష్, శంకర్, హిమం, లింగయ్య పాల్గొన్నారు.

నులిపురుగుల నుండి రక్షణ పొందాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నూలిపురుగుల నుండి రక్షణ పొందాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలపరిధిలోని బాలెంల తెలంగాణ సాంఘికసంక్షేమబాలికల గురుకుల పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సాహితీ,సీడీపీఓ కిరణ్మయి, సబిత, నర్సింహ, హెల్త్‌సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రధాన ప్రధాన ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ అని సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య గౌడ్ కొనియాడారు.చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 89 వ జయంతి సందర్భంగా నూతనంగా విగ్రహావిష్కరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతపై పుస్తకాలను రాశారని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుడు నుంచి మహోపాధ్యాయుడిగా ఎదిగారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, ఉపసర్పంచ్ సప్పిడి చందనబుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు మల్లారెడ్డి,చంద్రకళ,వెంకటేశం అండాలు,బాలరాజుయాదవ్,శ్రీను రెడ్డి,సాయిరాంగౌడ్,కో ఆప్షన్ సభ్యులు బత్తుల జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

కల్లుగీత సొసైటీ చైర్మెన్‌గా పెద్ద శ్రీనివాస్‌గౌడ్

- ఏకగ్రీవమైన అన్ని డైరెక్టర్ స్థానాలు
- పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేసిన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-సూర్యాపేట

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా రాపర్తి పెద్దశ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘంలోని మొత్తం 9 మంది డైరెక్టర్లకుగాను ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళా డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ధరావత్ నాగేశ్వరరావు తెలిపారు.ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లలో అధ్యక్షునిగా రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎలుగూరి గోవిందు, ప్రధానకార్యదర్శిగా గుణగంటి కృష్ణ,కోశాధికారిగా కక్కిరేణి సత్యనారాయణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాపర్తి పెద్ద శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సభ్యులు ఎంతో నమ్మకంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి సభ్యుల సహకారంతో గౌడ పెద్దల సలహాలు,సూచనలతో ముందుకు



తీసుకపోనున్నట్టు వెల్లడించారు.కార్మికుల సంక్షేమధ్యేయంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎలుగూరిలక్ష్మమ్మ, కప్పలశశిరేఖ, పొడిశెట్టివెంకన్న, బొమ్మగాని చిన్నమారయ్య, అయితగానిజనార్దన్, గౌడసంఘం పెద్దలు, గౌడప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, గీత కార్మికులు, పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమజ్యోతి,ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ పగడం యాదగిరి, బీసీ సంక్షేమసంఘం డివిజన్ సెక్రెటరీ బాలనర్సింహ, బీసీ సెక్షన్‌నాయకులు శ్రీలంకోటి రాజు, తిరుపతిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మున్సిపల్ కేంద్రంలోని మండల స్వర్ణకార సంఘంలో ఆదివారం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు కె.కిశోర్‌చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దాసోజు భిక్షమాచారి, కొండోజు సంతోష్, దాసోజు సంపూర్ణాచారి, కూరెళ్ల బ్రహ్మాచారి, ముమ్మడి నర్సింహాచారి, కూరెళ్ల పాండుచారి, ప్రదీప్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శరత్‌కుమార్, కృష్ణ, నర్సింహాచారి పాల్గొన్నారు.

తుంగతుర్తి: ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ,వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,గ్రంథాలయచైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కటకం సూరయ్య, తునికి సాయిలు, సూర్య నాయక్ తండ సర్పంచ్ లకావత్ యాకునాయక్, పరమేశ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది విజయ్‌కుమార్, దశరథ పాల్గొన్నారు.

మోతె: గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న శిబిరంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గౌరవ సలహాదారుడు జలగం తిరుపతయ్య, పొడపంగి లక్ష్మీనారాయణ, తుమ్మ కొమ్ము, అక్కులయ్య, కిన్నెర పున్నయ్య, కొత్త వీరారెడ్డి ,నాగమణి పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి పురపాలక సంఘం కార్యాలయము నందు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అధ్యక్షతన జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్స్ బత్తుల శ్రీనివాస్, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియలత , కుదురుపాక శ్రీలత ,అదే విధముగా కార్యాలయ మేనేజర్ మామిడి బుచ్చిబాబు,వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు , తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లేపల్లి స్వామి, తన్నీరు వెంకన్న, ఫీటర్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహత్యం, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది అనంతయ్య, రామ సైదయ్య, కొండలరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి ప్రజాసంఘాలకు తీరని లోటు

నవతెలంగాణ-మద్దిరాల

ప్రజా గాయకుడు గద్దర్ అన్న ఆకస్మిక మరణం ప్రజా సంఘాలకు,తెలంగాణ ప్రజలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులుసు సత్యం, పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి బాస్కర్ లు తమ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాట ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు.ప్రజా ఉద్యమాల్లో గద్దర్ పాత్ర క్రియాశీలకంగా వుండేదన్నారు.తెలంగాణ ఉద్యమాల్లో తన పాట ద్వారా ఊపు తెచ్చి తెలంగాణ ఏర్పాటుకు దోహదం చేశాడని కొనియాడారు.తన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు.

సూర్యాపేట : ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ మరణం తో బడుగు బలహీనవర్గాల గొంతు మూగబోయిందని సుధా బ్యాంకు యండి,మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎన్నెన్నో ఉద్యమాలను తన పాట,ఆటతో ప్రజల్ని చైతన్య పరిచిన గొంతు ఇకలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని..ఉవ్వెత్తు ఎగసిపడే టట్లు చేసిన గద్దర్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ జాతి పిత తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు బొల్లం కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీవో విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మెన్ షేక్ రహీం, కౌన్సిలర్ లలిత డాక్టర్ బ్రహ్మం, పోటు రంగారావు తిరుమలగిరి రాధాకృష్ణ, ఉపేందర్‌గౌడ్, బత్తుల ఉపేందర్, మాదాల ఉపేందర్, సంగిశెట్టి గోపాల్, ముస్తఫా, వెంకట్ పాల్గొన్నారు.

సూర్యాపేటను కాపాడు కాపాడుకుందాం, నిర్మించుకుందాం

నవతెలంగాణ-సూర్యాపేట

అవినీతి కాంట్రాక్టు కమీషన్ల పాలకుల నుండి సూర్యాపేటను కాపాడుకుని భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మించుకుందామని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ పిలుపునిచ్చారు.తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాదయాత్రలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజు ఈ రోజున ప్రారంభించిన ప్రజా ఆశీర్వాదయాత్రను తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమా శంకర్ జిల్లా అధ్యక్షులు మంద్ర మల్లయ్యయాదవ్ జెండాఊపి ప్రారంభించారు.ముందుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జయశంకర్ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేశారు.అనంతరం యాత్ర పట్టణంలోని పలు వార్డులలో సాగింది.ఈ సందర్భంగా ధర్మార్జున్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రి జగదీశ్‌రెడ్డి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా తన అభివృద్ధి కొన సాగుతుందని విమర్శించారు. కేవలం ప్రజల దృష్టిని మరల్చే మాటల గారడితో కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. సూర్యాపేట సద్దుల చెరువులో నీళ్ల ఎన్ని ఉన్నాయో దాని కట్ట నిర్మాణం చుట్టూ అవినీతి అంత జరిగిందని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమఆకాంక్షలను తుంగలో తొక్కి కేవలం ఓటు నోటు రాజకీయాలు చేస్తున్న



బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు.సూర్యాపేట అభివృద్ధిపై గొప్పలు చెబుతున్న మంత్రి 9 ఏండ్ల కాలంలో కనీసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను,ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయలేకపోయాడని సూర్యాపేట మీద ఆయనకున్న మమకారం ఇదేనా అని ప్రశ్నించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి తమకు అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బంధన్‌నాయక్, జిల్లా నాయకులు బొడ్డు శంకర్‌గౌడ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కొంచంచంద్రకాంత్, కో కన్వీనర్ వీరేశ్‌నాయక్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్, యువజన సమితి జిల్లా నాయకులు యాకుబ్‌రెడ్డి, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ దినోత్స, దేవత్ సతీష్,పార్టీ నాయకులు జటోత్ శ్రీనునాయక్, సుమన్‌నాయక్, మల్సూర్‌నాయక్,వర్రె సైదులు, నెమ్మాది భిక్షం,కృష్ణ, రఫీ, పాండుగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



వరంగల్ జిల్లా రాయపర్తి మండల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ అశోక్, కుమారుడు గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో బాలునికి జరుగుతున్న చికిత్స కోసం నల్లగొండ జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

మర్రిగూడ : కిడ్నీ స్టోన్‌తో బాధపడుతూ నల్లగొండ పట్టణంలోని సంరక్ష ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన కర్నాటి శివగౌడ్‌ను ఆదివారం ఎంపీటీసీ సిలువేరు విష్ణు పరామర్శించి 5000 రూపాయలు, అదేవిధంగా లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న దాసరి జగన్ కుమారుడికి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, వైద్యులతో మాట్లాడి ఇరువురి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ యువజన నాయకులు కాస రమేష్,అంబల్ల రవి గౌడ్, తదితరులు ఉన్నారు.

చిట్యాలటౌన్ : అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడు కర్రె లింగస్వామికి రూ.25 వేలు ఆర్థిక సాయం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అందజేశారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం రోజున తనతో చదువుకున్న పదవ తరగతి స్నేహితుడు కర్రె లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ రాష్ట్రనేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తన స్నేహితుని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుకొని,కుటుంబ సభ్యులతో మాట్లాడి రూ.25 వేలు ఆర్థిక చేశారు. ఆరోగ్య పరిస్థితిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయం ఎల్వోసి ద్వారా అందిస్తానని తన స్నేహితుని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట స్నేహితులు సూరేపల్లి సూర్యనారాయణ, పిట్ల దుర్గయ్య తదితరులు ఉన్నారు.

చికిత్సపొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి చెందిన సంఘటన మర్రిగూడ మండల పరిధిలోని ఎరగండ్లపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన సిలువేరు ముత్యయ్య దంపతులు శుక్రవారం నాంపల్లి మండలంలోని లింగోటం గ్రామానికి వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మర్రిగూడ పోలీస్ స్టేషన్ సమీపంలోకి చేరుకోగానే మాల్ నుండి ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయం తెల్లవారుజామున ముత్యయ్య భార్య పుల్లమ్మ (58) మృతి చెందగా కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం దహన సంస్కారాలు నిర్వహించారు. తీవ్ర గాయాలతో కోమాలో ఉండి చికిత్స పొందుతున్న ముత్యయ్య(62) ఆదివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్తల మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు ఎరగండ్లపల్లి గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నది. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులు హైదరాబాద్ ఆస్పత్రికి వెళ్లినట్లు ఎస్సై రంగారెడ్డి తెలిపారు.

లిటిల్‌సోల్జర్స్ ఆధ్వర్యంలో దుస్తుల వితరణ

నవతెలంగాణ-నకిరేకల్

నకరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో సేకరించిన 2200 జతల బట్టలను ఆదివారం చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథల ఆశ్రమానికి అందజేశారు. మూడేళ్లుగా ప్రతి స్నేహితుల దినోత్సవం రోజు ఆశ్రమాలకు పాత బట్టలు సేకరించి ఇవ్వడం సంతృప్తిగా ఉందని నకిరేకల్‌కి చెందిన ఈ లిటిల్ సోల్జర్స్ తెలిపారు. ఈ లిటిల్ సోల్జర్స్ చేస్తున్న ఈ పనికి అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ లిటిల్ సోల్జర్స్ చేస్తున్న మంచి పనికి అందరూ ప్రశంసిస్తున్నారు. ఆశ్రమం వారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు, నకిరేకల్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం నల్లగొండ పట్టణంలోని కథలగుడలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, వన్ టౌన్ సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారము పాలకూరి అంజయ్య గౌడ్ (45) తన పొలం లో నాటు వేసే క్రమంలో వేలాడుతున్న వైర్లను సరి చేసే క్రమంలో విద్యుత్ షాక్‌తో చనిపోయాడు. మృతుడు నల్లగొండ పట్టణంలోని విద్యుత్‌శాఖ స్టోర్‌లో హమాలీగా పనిచేస్తున్నాడు. మృతునికి ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

తుంగతుర్తి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తా

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే తుంగతుర్తి నియోజకవర్గం నుండి పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తానని కాంగ్రెస్ జిల్లానాయకులు భాషపంగు భాస్కర్ అన్నారు.ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నుండి తాను కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో ఉండడమే కాకుండా పార్టీలో అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని బరిలో ఉంటానని చెప్పారు.అధిష్ఠానం ఈసారి తనకే టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తాను రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎండగడుతూ తాను ఎన్నికల్లో ప్రచారం చేస్తానన్నారు.తాను తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన వాడినని, గతంలో ఈ ప్రాంతంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించానని చెప్పుకొచ్చారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చండూర్



గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ జయంతిలో సాక్షిగా ఆదివారం 32 రోజు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చండూరు అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, మల్లయ్య, బొమ్మ బోయిన పుష్పలత, దోటి సునిత, ఏడుకొండలు, మరియమ్మ, పరమేష్, వెంకన్న, సైదులు, గడ్డం భిక్షం, దోటి సుజాత, నర్సయ్య , అంజయ్య ,పి.సైదులు లచ్చయ్య, చంద్రయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె ఆదివారం 32వ రోజు నాంపల్లి మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, సహాయ కార్యదర్శి గాదెపాక మరియమ్మ, ఉపాధ్యక్షులు గంటేల రవి, కోశాధికారి వంగూరి యాదగిరి, సోషల్ మీడియా బాధ్యుడు కాటం స్వామి, ఎల్లయ్య, వెంకటయ్య, ఉశయ్య, లక్ష్మణ్, శ్రీశైలం, గణేష్, స్వప్న, హుస్సేన్, బి.పార్వతమ్మ, సబిత, సులోచన, ఈరమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జీపీ కార్మికుల చేపడుతున్న నిరవధిక సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, ఒంపు ముత్తమ్మ, నక్క నరసింహ, రాములు, ఎడ్ల రమణ, రాజు నాయక్, మైలారం నరసింహ, జిల్లా అమృత, కృష్ణయ్య, భారతమ్మ, ఎల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : కనీస వేతనాలు లేక, పెరుగుతున్న ధరలతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని, ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఈ సందర్భంగా మద్దతిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో.గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్ము కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రెమడాల రాములు, కూనపురి సత్యనారాయణ, ఊర విజయ్, నరసింహ, ధీరావత్ కృష్ణ, ఆదిమల్ల క్రాంతి, కొండేటి వెంకయ్య, చిత్రం శ్రీను, బాల నరసింహ, బచ్చలకూరి శంకర్, సైదమ్మ, భాగ్యమ్మ వెంకటమ్మ, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

నవతెలంగాణ-పెద్దవూర



తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతిని మండలం లోని తహసీల్దార్ కార్యాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దార్ రంగారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది కోట అంజి, రమేష్, ఈదయ్యం తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అండాలు, ఎంపీఓ నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సయ్యద్ యాకుబ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ సాధన వ్యూహకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం చండూర్ మున్సిపాలిటీ పార్కు వద్ద పట్టణ అధ్యక్షులు భూతురాజు దశరథ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, తెలుకుంట్ల చంద్రశేఖర్, పున్న సైదులు మొగుదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఎంపీపీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి వేమన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్య నాయక్, ఎండీ.ఖదీర్, సేవా నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ ఊపిరిలూదారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల రైతు బంధు అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలక విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకులు కొత్త వెంకట్, షోయబ్, మారం శ్రీనివాస్, దినేష్, హరి, నాగభూషణం, శ్రీనాథ్, అంజి, ఫయాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89 వ జయంతి ఉత్సవాలు నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. . ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్ నెమ్మని సర్పంచ్ గంటల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జనగాం బక్కయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల వెంకటేశ్వరరావు దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేసి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగినేని యాదగిరి రావు,ఉపాధ్యక్షులు పగిళ్ల శంకర్, వెన్నమనేని అర్జున్ రావు, పాముల నరసింహ, ఎరుకల నిరంజన్, పగిళ్ల రమేష్, తదితరులు, పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ- కోదాడరూరల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 13శాతం ఉన్న ఆర్యవైశ్యులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదన్నారు. ఆర్యవైశ్యుల్లో అనేకమంది పేదవాళ్లు ఉన్నారని వారిని ఆర్థికంగా, సామాజికంగా, బలోపేతం చేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాగబండి రామ్మూర్తి నగర్ నుండి వందలాదిమంది ఆర్యవైశ్యులు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర ఫైనాన్షియల్ సెక్రటరీ కందికొండ శ్రీనివాస్, అధ్యక్షులు రమేష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, వైశ్య సంఘం నాయకులు ఇరుకుల్లా చెన్నకేశవరావు, వంగవీటి రామారావు, ఓరుగంటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధితో పాటు ఆర్థికాభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మహిళలు స్వయంసమృద్ధితో పాటు ఆర్థిక అభివృద్ధి చెంది వారి కాళ్లపై వారు నిలబడాలని చేగూరి మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని టేకులసోమారంలో గ్రామాలలో కుట్టు శిక్షణాకేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు.శిక్షణ పూర్తి అయిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తామని, శిక్షణ పూర్తి అయినా వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామంలోని మహిళా శిక్షణకేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగూరి భిక్షపతి, చేగూరి యాదయ్య, రవి, రేఖల బాలరాజు, ఎల్లయ్య అజయ్, విజయ,సుమంత్, బాలకృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక అర్బన్‌కాలనీలో పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రిగా చూడాలని పోచమ్మ అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, ఇట్టబోయినగోపాల్, పట్టణఅధ్యక్షులు ఏవీ.కిరణ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కడారి ఉమాదేవి ,వినోద్, నాజియా, రెహమాన్, జంగయ్య, అల్లే నరేష్, అనిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి

1989-92 శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏండ్ల తర్వాత కలుసుకోవడం అందులో స్నేహితుల దినోత్సవం కావడం సంతోషంగా ఉందన్నారు.ఆనాటి కళాశాల పూర్వ అనుభవాలను మధుర స్మృతులని మరొక్కసారి నెమరు వేసుకొని ఉత్సాహవంతులయ్యారు, తమ తమ వయస్సును కూడా మర్చిపోయి ఆట పాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో పడమటి జగన్మోహన్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి, భాస్కర్, శ్రీశైలం, డాక్టర్ ఉపేందర్, శైలజ, అనిత, జ్యోతి, అనిత, శ్రీదేవి, మిత్రబృందం పాల్గొన్నారు.



కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి రైల్వేస్టేషన్‌లో కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని రైల్వే శాఖ డీఈ రాజుల సంతోష్‌కు ఆదివారం వంగపల్లి ఉపసర్పంచ్ రేపాకస్వామి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగపల్లిలో 40 ఏండ్ల కింద నుండి ఆపుతున్న కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్‌ను కరోనా మహమ్మారి సందర్భంగా తర్వాత ఆపడం లేదన్నారు.ఎట్టి పరిస్థితులలో మా వంగపల్లిలో కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలని కోరారు.వంగపల్లి రైల్వేస్టేషన్‌కు యాదగిరిగుట్ట దేవస్థానం 6 కిలోమీటర్ల దూరమే ఉన్నందున, వరంగల్ నుంచి వచ్చే యాత్రికులకు కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ గ్రామం చుట్టూ 20 గ్రామాలకు వచ్చి పోయే కూలీలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు ఇబ్బంది జరుగుతున్నందున కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బుగ్గ పోచయ్య, ఏనుగు మల్లారెడ్డి, సందుపట్ల నరేష్, యాకరిఅనిల్, రేగుఉపేందర్,ముదుగుల మహేష్,రేగు మహేష్, మిర్యాల సిద్ధులు,భాస్కర్ తదితరులు ఉన్నారు.

చుండూరు ఘటనలో మృతి చెందిన వారికి నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చుండూరు ఘటన జరిగి నేటికీ (ఆదివారం) 32సంవత్సరాల సందర్భంగా మృతి చెందిన వారికి,ఆలేరు పట్టణంలో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మాల మహానాడు నాయకుడు తుంగకుమార్, కొత్త కృష్ణ మాట్లాడుతూ చుండూరులో జరిగిన సంఘటన విచారించదగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సాయిబాబా, ఎల్లేష్,నర్సింగరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి యువజనసంఘం నూతన కార్యవర్గం ఇదే..

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో పద్మశాలి అనువంశిక సంఘం అధ్యక్షులు గోశిక స్వామి, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలి యువజనసంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా గోశిక వినయ్‌కుమార్, ఉపాధ్యక్షునిగా గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల యశ్వంత్, సహాయకార్యదర్శిగా గోశిక స్వామి, కోశాధికారిగా ఆటిపాముల మల్లికార్జున్, సాంస్కృతిక కార్యదర్శిగా గోశిక భానుచందర్, ఆటల కార్యదర్శిగా అవిరేను రాజు, గ్రంథాలయ కార్యదర్శిగా గోశిక సతీశ్, కార్యాలయ కార్యదర్శిగా గోశిక చాణక్య మరికొంతమంది సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి బడుగు శ్రీరాములు పాల్గొన్నారు.





మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కమిటీ సభ్యులు కొంగరమారయ్యతో కలిసి మాట్లాడారు.మధ్యాహ్న భోజన కార్మికులకు రోజుకు రూ.33లు ఇస్తూ ఐదేండ్ల నుండి వెట్టి చేయించుకుంటుందన్నారు.2022 మార్చి 22న శాసనసభలో సీఎం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేల వేతనం పెంచుతామని ప్రకటన చేసి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు.అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓకు అందజేశారు.ఈ .కార్యక్రమంలో నీళ్ల పుష్పలత,చింతగింది చంద్రమ్మ,కట్లెలపద్మ, చింతగింది భాగ్యమ్మ,పిన్నింటి అరుణ, పాపగంటి స్వరూప,ఎర్రోళ్ల అమృత, గంగాదేవి అరుణ,వలిగొండ సుగుణమ్మ, సుక్క రాజేశ్వరి, రాచకొండ రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మండలకేంద్రంలో బస్టాండ్ నిర్మించాలి

నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంలో బస్టాండ్ వెంటనే ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు చేరువులో ఉన్న బీబీనగర్ మండలం నుండి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు , విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, హైదరాబాద్ ప్రయాణం చేస్తూ ఉంటారన్నారు.బస్సు సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుపై నిలబడి ప్రయాణికులు తీసుకెళ్లే పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు మంద కిరణ్, నాయకులు రాజు, మహేష్, నవీన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని పూర్వ విద్యార్థులు, స్నేహితులు, స్థానిక ఎస్సై వెంకట శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్నేహం అత్యంత విలువైందని, మంచి స్నేహితుడు కలిస్తే బాధలన్ని తొలగిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో మంగ నర్సింహులు, పూలనాగయ్య, కె. సాగర్‌రెడ్డి, ఎన్.వెంకటస్వామి, బి.నాగయ్య, పి.యాదిరెడ్డి, బి. శ్రీను పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బీసీలకు రాజ్యాధికారం రావాలని, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో అన్ని పార్టీలు బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనపురి కవిత రాములు అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో కొనపురి సాంబశివుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సాంబశివుని అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొనపురి కవితరాములు, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ డాక్టర్ తోట్ల స్వామియాదవ్,శ్రీకృష్ణ యాదవసంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్‌యాదవ్, భువనగిరి జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్‌యాదవ్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరాల వెంకటస్వామియాదవ్, గుండెబోయిన అయోధ్యయాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి శిరమైన వెంకటేష్‌యాదవ్, కోశాధికారి అవిషేటి రమేష్‌యాదవ్, కొత్తపల్లి ఆనంద్‌యాదవ్,దండబోయిన శ్రీశైలం, పార్వతిదశరథ, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాకలరమేష్, కడారి ప్రవీణ్, వడి కర్ఫాకర్, రాసాల లింగస్వామి, కోత ఆంజనేయులు, చుక్కలశంకర్, వడిచెర్ల కృష్ణయాదవ్, మకోల్ భాను,గుత్తి శివుడు, కొనపురి సాంబశివుని అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మల్టీ స్పెషాలిటీ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద ఉన్న స్వప్న ఆస్పత్రిలో సయ్యద్ ఇస్మాయిల్‌కు చెందిన నూతన ల్యాబ్ ను ప్రారంభించిన మౌలానా బాఖియతుల్లాహ్ ఆరాధన మాక్స్ సొసైటీ చైర్మెన్ ఆసిఫ్ ఖాన్ సాబ్ ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో డబ్బులకు ఆశపడకుండ సామాన్య ప్రజలకు అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. యువత స్వయం శక్తితో ఎదగాలన్నారు.ల్యాబ్ నిర్వాహకుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ మా వద్ద హైదరాబాద్ లోని ప్రముఖ ల్యాబ్ లో పరీక్షలు జరిగే విధంగా అధునాతన టెక్నాలజీతో ఇప్పుడు భువనగిరి పట్టణంలో కూడ స్వప్న ఆసుపత్రి లో ల్యాబ్ సేవలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్ జనరల్ సర్జన్ ఎంఎస్ డాక్టర్ హీన ఫర్హాత్ ఖానం, గైనకాలజిస్ట్ కామరాన్ హుస్సేన్‌అజీజ్, ఆమెర్ ఎండీ ఇస్తియాక్,ఎండీఇంతియాజ్,సయ్యద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఇస్కిళ్ళ గ్రామానికి చెందిన ఎస్‌కె.పాషా అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి సమాచారం తెలుసుకున్న మన ఆపద్బాంధవులు ఫౌండేషన్‌లో ఉన్న 950 మంది సభ్యుల సహకారంతో 25 కిలోల బియ్యం, 14 రకాల నిత్యావసరకులను ఆ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ వాటర్ షెడ్ మాజీ చైర్మెన్ మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని, రోజు కూలి చేసుకొని కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబానికి ఇంటి అవసరాలను తీర్చే యువకుడు కోల్పోవడం బాధాకరమని తల్లి, అక్క ఉన్న ఏమి పని చేయలేని మానసికస్థితి కలిగిన వారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ కడు బీదరికంతో ఉండి అనుకోని సంఘటనలతో పెద్దదిక్కు కోల్పోయిన వారికి మనం తిని అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం చేయాలనే దృక్పథంతో మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.నేటికి 3వేల కుటుంబాలకు, రూ.30 లక్షల సహాయం ఈ ఫౌండేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరి సహకారంతో అందించామన్నారు.ఈ కార్యక్రమంలో వల్లమల్లఆనంద్, ఈదులకంటి శివకుమార్, పాపని జయప్రకాష్, వేములఅనిల్,ఎస్‌కె.చాంద్, హోలీ, బిస్మిల్లా, హసేన్ తదితరులు పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్‌గౌడ్

నవతెలంగాణ-రాజపేట

డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డికి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్‌గౌడ్ ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాండేజ్ కట్టి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పల్లె సంతోష్ గౌడ్ మసూద్ రెడ్డి మొత్కుపల్లి ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మొత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి ,వెంకటామిరెడ్డి, వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, రాఘవరెడ్డి, సతీష్‌రెడ్డి, తిరుమలేష్, బిక్షపతి గౌడ్, జస్వంత్, వీరేశం, నవీన్ , రాజుతదితరులు పాల్గొన్నారు.

ఇంటి నివేశన స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పురపాలక సంఘ పరిధిలో ఇల్లు లేని రెండువేల మంది ఉన్నారని రెవెన్యూ మున్సిపల్ అధికారులు అర్హుల జాబితా ప్రకటించాలని వారందరికీ ఇండ్ల నివేశ స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. ఆదివారం అర్హులైన నిరుపేదలకు నివేశ స్థలాల కోసం ఇంటి రుణాల కోసం దరఖాస్తు ఫారాలను అందజేసి మాట్లాడారు.భువనగిరి పట్టణంలో అద్దె ఇంటిలో నివసిస్తూ కిరాయిలు గడుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో భువనగిరిలో లబ్దిదారులకు పుట్టినివేశస్థలాలు కేటాయించలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు వాహబ్, పూజిత పాల్గొన్నారు.